# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


కడప | సంపుటి:01 | సంచిక:128 | శనివారం | మార్చి 29, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana


జిల్లాలో ప్రధాని సూర్యఘర్ పథకం: కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




లోపలి పేజీలో




# ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీని మార్చుతాం

-ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది

-ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'

-సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు

-అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

-ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు



ప్రజాభూమిప్రతినిధి,చెన్నై

ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-(AIRSS) 2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు.

### ప్రపంచం చూపు ఇక భారత్ వైపే

1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో అనేక మార్పులు వచ్చాయి.

మిగతా 2లో



# మీ ధైర్యానికి నా హ్యాట్సాఫ్

స్థానిక సంస్థల్లో విజయం సాధించిన వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులకు వైయస్ జగన్ అభినందనలు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొని వైయస్ఆర్‌సీపీవిజయకేతనం ఎగురవేసింది. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని వైయస్ఆర్‌సీపీ కేడర్ ఎదురొడ్డి పోరాడింది. అక్రమ కేసులు, కిడ్నాపులు, దాడులను ఎదుర్కొని వైయస్ఆర్‌సీపీ గెలిచింది. రాష్ట్రంలో గురువారం జడ్పీలు, మండల పరిషత్‌లలో మొత్తం 53 పదవులకు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ ఏకంగా 32 పదవులను కైవసం చేసుకుంది. పార్టీ అభ్యర్థుల విజయం పట్ల వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలుపుతూ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

మిగతా 2లో

## వైట్ హౌస్ లో ముస్లింలకు ఇఫ్తార్ విందు... విందు నచ్చకపోతే ఫిర్యాదు చేయొద్దన్న ట్రంప్

అమెరికా:అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గతేడాది నవంబరులో జరిగిన ఎన్నికలలో మద్దతు తెలిపిన అమెరికన్ ముస్లింలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మధ్యప్రాచ్యంలో శాంతి కోసం తన ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.ఈ విందులో ట్రంప్ మాట్లాడుతూ, 2024 అధ్యక్ష ఎన్నికలలో రికార్డు స్థాయిలో మద్దతు తెలిపిన అమెరికన్ ముస్లింలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారం ప్రారంభంలో ముస్లింల మద్దతో ఓ మోస్తరుగానే ఉన్నప్పటికీ, నవంబర్‌లో ఎన్నికల నాటికి ముస్లింలు తనకు అండగా నిలిచారని వివరించారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ముస్లిం సమాజానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి, ప్రార్థనలపై దృష్టి పెడతారని ట్రంప్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ప్రతిరోజూ కుటుంబాలు



మరియు స్నేహితులతో కలిసి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇఫ్తార్ విందుతో ఉపవాసం విరమిస్తారని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి కోసం తామంతా ఎదురు చూస్తున్నామని స్పష్టం చేశారు. ఇక, తాను ఇచ్చే ఈ ఇఫ్తార్ ఈ విందు మీకు నచ్చుతుందని ఆశిస్తున్నానని, నచ్చకపోతే ఫిర్యాదు చేయవద్దని సరదాగా అన్నారు.2023 అక్టోబర్ నుంచి ఇజ్రాయెల్, హమాస్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో శాంతిని నెలకొల్పడానికి తన ప్రభుత్వం చేస్తున్న దౌత్యపరమైన ప్రయత్నాలను ట్రంప్ ప్రస్తావించారు. అమెరికా, ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తిత్వంతో జనవరిలో జరిగిన కాల్పుల విరమణ మార్చి 18న ముగిసిన తర్వాత పోరాటం మళ్లీ ప్రారంభమైంది. ప్రతి ఒక్కరికీ ఆశాజనకమైన భవిష్యత్తును సృష్టించడానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "మిమ్మల్ని ప్రేమించే వ్యక్తి వైట్ హౌస్‌లో ఉన్నాడు" అని ట్రంప్ ఉద్ఘాటించారు.

## అత్యంత శక్తిమంతుల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



-2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా

-వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం

-గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం

ఢిల్లీ: తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి.

మిగతా 2లో

## ప్రజాసేవకే మా కుటుంబం అంకితం

-మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా తెచ్చారు

-గత పాలకులు పథకాలు అమలు చేయకుండా మోసం చేశారు

-అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

-3వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి

ప్రజాభూమిప్రతినిధి,కుప్పం:

ప్రజాసేవకే తమ కుటుంబం అంకితమైందని నారా భువనేశ్వరి అన్నారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , అందరికీ




సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని అన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. 3వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం నక్కలపల్లి, రామకుప్పం మండలం కొంగనపల్లిలో నారా భువనేశ్వరి పర్యటించారు. నక్కలపల్లిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మల్బరీ తోటలను నారా భువనేశ్వరి పరిశీలించారు. ఆ తర్వాత పట్టు పరిశ్రమలను సందర్శించారు. పట్టు పురుగుల నుంచి దారం తయారీ విధానంపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. పట్టు మహిళా రైతులతో భేటీనక్కలపల్లిలో పట్టు మహిళా రైతులతో సమావేశమైన నారా భువనేశ్వరి మహిళలు భయాన్ని వదిలి ధైర్యంగా ముందడుగు వేస్తే సాధించలేనిది ఏం లేదన్నారు.

మిగతా 2లో


## వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం




మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం

ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష



## మయన్మార్, థాయ్‌లాండ్‌లను వణికించిన భూకంపం

కుప్పకూలిన భవనాలు, చీలిన రోడ్లు... భారీగా ప్రాణనష్టం...!

-మయన్మార్, థాయ్ లాండ్ ను వణికించిన భూకంపం

-మయన్మార్ రాజధానిలో కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం వణికించింది. మయన్మార్‌లో శుక్రవారం రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రతతో బలమైన భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. సాగింగ్ నగరానికి వాయువ్యంగా 16 కి.మీ (10 మైళ్ళు) దూరంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉందని పేర్కొంది. అయితే 12 నిమిషాల తర్వాత మరో భూకంపం సంభవించిందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. రెండో భూకంపం 6.4 తీవ్రతతో నమోదైందని... భూకంప కేంద్రం సాగింగ్‌కు దక్షిణంగా 18 కి.మీ (11.1 మైళ్ళు) దూరంలో ఉందని పేర్కొంది.

మిగతా 2లో

ప్రజాభూమి

## పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫోక్సో చట్టం పై అవగాహన

ప్రజా భూమి పలాస:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పలాస ప్రాంగణంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా సంఘం పలాస వారి పర్యవేక్షణలో ఫోక్సో చట్టంపై అవగాహన సందస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు




పాల్గొని మాట్లాడారు మైనర్ బాలికకు ఫోక్సో చట్టం ఒక కవచంలా ఉందని ఈ చట్టాన్ని భారత ప్రభుత్వం తీసుకురావడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమానికి పేరెంట్స్ స్టూడెంట్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీని మార్చుతాం

మొదటిపేజీ తరువాయి

ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్'

1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటింది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.

ఎనర్జీ రంగంలో ఏపీ ముందు

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది.' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

## అత్యంత శక్తిమంతుల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

శక్తిమంతులైన వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు. విధానపరమైన నిర్ణయాలతో...రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి.

నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. * పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే *ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా-2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. * భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు

## మీ ధైర్యానికి నా హ్యాట్సాఫ్

మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా, చంద్రబాబు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా, కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని, జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైయస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకున్నారు. విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్..అంటూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ప్రజాసేవకే మా కుటుంబం అంకితం

మొదటిపేజీ తరువాయి

నిజం గెలవాలి యాత్ర చేయడానికి నేను భయపడ్డాను. నిత్యం ప్రజా సేవలో ఉండే చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు మేము చాలా బాధపడ్డాము. ఆ సమయంలో ప్రపంచంలోని తెలుగువారంతా ఆయనకు మద్దతుగా నిలబడ్డారు. టీడీపీ కుటుంబసభ్యులు ముఖ్యంగా మహిళలు అందించిన ప్రోత్సాహం, ధైర్యంతో నేను యాత్రను కొనసాగించాను. యాత్ర చేసేప్పుడు అన్ని వర్గాల ప్రజలను కలిసే అవకాశం , వారి కష్టసుఖాలను ప్రత్యక్షం చూసే అవకాశం నాకు కలిగింది. చంద్రబాబు గారు మహిళల కోసం రూపొందించి అమలు చేసిన పథకాల గురించి వారు నాకు చెబుతుంటే ఆశ్చర్యపోయాను. ఎలీప్ ద్వారా మహిళలకు నాణ్యమైన శిక్షణమహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సీఎం చంద్రబాబు గారు 32 ఏళ్ల క్రితం ఎలీప్ ను స్థాపించారు.

దీని ద్వారా ఎంతోమంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి వెళ్లారు. ఇదే ఎలీప్ ను ఇప్పుడు మన కుప్పంలో ఏర్పాటు చేశాం. నేను కుప్పం నియోజకవర్గ మహిళలను కోరేది ఒక్కటే. ఎలీప్ ద్వారా నాణ్యమైన శిక్షణ పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగండి. అలాగే చంద్రబాబు గారు స్థాపించిన డ్వాక్రా ద్వారా మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరుకుంటున్నాను. బ్యాంకు రుణాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. పేదరికం లేని సమాజం సీఎం చంద్రబాబు గారి లక్ష్యం. పేదలందరికి సొంతిళ్లు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నానని నారా భువనేశ్వరి అన్నారు




## వైయస్ జగన్ కార్మికుల పక్షపాతి

### వైయస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ గౌతమ్‌రెడ్డి

### విజయవాడలో ఘనంగా వైయస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కార్మిక పక్షపాతి అని వైయస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో వైయస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని బి.ఆర్.టి.ఎస్ రోడ్ లో వైయస్ఆర్ టీయూసీ జెండాను గౌతమ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పునూరు గౌతమ్ రెడ్డి మాట్లాడారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది. రాష్ట్రంలో కార్మికులు వారి హక్కుల కోసం ఎటువంటి ఉద్యమాలు చేయాల్సిన పనిలేకుండా నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి కోసం అనేక పథకాలను అందుబాటులోకి తెచ్చారు. ఆటో, చేనేత, క్షౌ ర, పారిశుద్ధ్య కార్మికులతో అన్ని రంగాల కార్మికులకు అండగా నిలబడ్డారు. కార్మికుల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు మంచి చేశారు. కార్మికుల స్థితిగతులు బాగుపడాలన్న లక్ష్యంతోనే వైయస్ జగన్ చట్టాలను సక్రమంగా అమలు చేశారు. అనేక మందికి వృత్తి రీత్యా రాయితీ కల్పించి అండగా నిలిచారు. ఆప్కస్ అనే పదాన్ని తీసుకొచ్చిన వ్యక్తి వైయస్ జగన్. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో 1,30,000 మందికి శాశ్వత ఉద్యోగాలు కల్పించారు. నాలుగు లక్షల మందిని వాలంటీర్లను నియమించారు.

**కార్మికులకు వైయస్ జగన్ అండ: దేవినేని అవినాష్**

గత ప్రభుత్వంలో కార్మికులకు ఏ కష్టం వచ్చినా వైయస్ జగన్ అండగా నిలిచారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏటా రూ.10 వేలు ఇచ్చి ఆదుకున్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఉద్యోగస్తులను, కార్మికులను ఇబ్బంది పెట్టలేదు.కోవిడ్ సమయంలో కార్మికులకు జగన్ అండగా ఉన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ,బిజెపి నాయకులు కార్మికులు అభ్యున్నతను విస్మరించారు. కార్మిక చట్టాలను పరిరక్షిస్తూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వారికి మేలు చేస్తున్న ఘనత సీఎం వైయస్ జగన్‌కే దక్కుతోంది.



## కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన మాజీ మంత్రి

ప్రజాభూమి పలాస:

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం నీలావతి గ్రామానికి చెందిన పౌర హక్కుల సంఘ సభ్యుడు తెప్పల ఢిల్లీ రావు ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసింది ఘటన జరిగిన నెలలుగడిచిన నేటికీ బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదని శుక్రవారం మాజీ మంత్రి డా.సిదిరిఅప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులు ఎవరైనా పార్టీలకు అతీతంగా చట్టపరంగా శిక్షించాలని కోరారు.

## వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-


విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు.గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు.

విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మయన్మార్, థాయ్‌లాండ్‌లను వణికించిన భూకంపం

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రభావంతో థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో బలమైన ప్రకంపనలు సంభవించాయి. దీంతో చాలా ఇళ్లు దెబ్బతిన్నాయి. రోడ్లు చీలిపోయాయి. ఎత్తైన భవనాలు సైతం ఊగిపోయాయి. కొన్నిచోట్ల భవనాలు కూలిపోయాయి. అయితే భూకంపం ప్రభావంతో జనాలు భవనాల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే ఈ భూకంపం వల్ల భారీగా ప్రాణ నష్టం జరిగిందని కూడా నివేదికలు సూచిస్తున్నాయి. ఇక, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలు, బంగ్లాదేశ్, చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లలో కూడా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి.భూకంపం ప్రభావంతో బ్యాంకాక్‌లోని చతుచక్ జిల్లాలో 900 కి.మీ దూరంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కూలిపోయి ఇద్దరు కార్మికులు మరణించారు. దాదాపు 30 మంది శిథిలాల కింద ఇంకా చిక్కుకున్నారు. ఈ భూకంపం కారణంగా ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు పరుగులు తీశారు. ఎత్తైన భవనాలపై ఉన్న పూల్స్ నుంచి నుండి నీరు కిందకు జాలువారుతున్న దృశ్యాలు కనిపించాయి.భూకంపం వల్ల బ్యాంకాక్‌లోని అనేక ఎత్తైన భవనాలు దెబ్బతిన్నాయని అక్కడి గవర్నర్ చాడ్‌చార్ట్ సిట్టిపుంట్ తెలిపారు. దెబ్బ తిన్న భవనాల సంఖ్య ఇంకా తెలియదని, తనిఖీలు జరుగుతున్నాయని చెప్పా. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఇక, బ్యాంకాక్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటిం చారా లేదా అనే దానిపై గతంలో కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో... పరిస్థితి తీవ్రంగానే ఉన్నప్పటికీ, అత్యవసర పరిస్థితిని ప్రకటించలేదని ఉప ప్రధాన మంత్రి అనుతిన్ చార్న్‌విరాకుల్ అన్నారు. మరోవైపు బ్యాంకాక్ విమానాశ్రయాలు సాధారణంగా పనిచేస్తున్నాయని థాయ్ పౌర విమానయాన శాఖ తెలిపింది.మయన్మార్‌లో ఒక మసీదు పాక్షి కంగా కూలిపోవడంతో ముగ్గురు మరణించారు. మయన్మార్‌లోని మండలేలోని ఐకానిక్ అవా వంతెన కూడా భారీ భూకంపం కారణంగా ఇరావడీ నదిలో కూలిపోయింది. అయితే నష్టంపై మయన్మార్ అధికారుల నుండి తక్షణ సమాచారం లేదు.మయన్మార్ అగ్నిమాపక సేవల విభాగానికి చెందిన ఒక అధికారి రాయిటర్స్ వార్తా సంస్థతో మాట్లాడుతూ... ''మేము అన్వేషణ ప్రారంభించామ., ప్రాణనష్టం, నష్టాన్ని తనిఖీ చేయడానికి యాంగోన్ చుట్టూ తిరుగుతున్నాము. ఇప్పటివరకు, మాకు ఇంకా ఎటువంటి సమాచారం లేదు'' అని చెప్పారు. మయన్మార్‌లోని మండలే ప్రాంతాల్లో అనేక భవనాలు కూలిపోయినట్టుగా సోషల్ మీడియా పోస్టులు చూపించాయి. శిథిలాలను నగర వీధుల్లో చెల్లాచెదురుగా చూపించాయి.



అక్టోబర్,



## ఇంటి పట్టాలను మంజూరు చేయకపోతే కహైకోర్టును ఆశ్రయిస్తాం

### -కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ -గడువులోగా పేదలందరికి న్యాయం చేస్తాం - డిప్యూటి తహసీల్దార్ మైనుద్దీన్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ సమీపంలోని సిపిఎం ఆధ్వర్యంలో కొల్లకుంట సమీపంలో సొంతిల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలాలు కేటాయించాలని భూ పోరాటం ద్వారా గుడిసెలను ఏర్పాటు చేసుకున్నారు. ఆ స్థలాల్లో ఇంటి పట్టాలను మంజూరు చేయించాలని కోరుతూ వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఆందోళన చేసి బాలయ్య పిఏలకు చైతం సమన్యను వివరించారు. అయినప్పటికి సొంతిల్లు లేని వారికి అధికారులు ఇంటి పట్టాలను మంజూరు చేయలేదు. దీంతో సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ గత ఫిబ్రవరి నెలలో హైకోర్టు ఆశ్రయించారు. పరిశీలన చేసిన న్యాయస్థానం పేదలకు న్యాయం చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీచేసింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇండ్ల స్థలాల పోరాట కమిటీ అధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు పేదలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పేదలందరికి ఇంటి పట్టాలను మంజూరు చేయాలని నినాదాలు చేశారు. వీరి ఆందోళనకు సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలోని అంబేద్కర్ నగర్, రహమత్ పురం, ఇందిరమ్మ కాలనీ, శాంతినగర్ తదితర ప్రాంతాలకు చెందిన నిలువ నీడలేని నిరుపేదలు సొంతింటి కలను నెరవేర్చాలని కోరుతూ సచివాలయాలు, రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఏ ఒక్కరికి జానెడు ఇంటి స్థలాన్ని మాత్రం ప్రభుత్వం కేటాయించలేదన్నారు. దీంతో సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి కొల్లకుంట సమీపంలో ప్రభుత్వ భూమిలో దాదాపు 500 మంది తాత్కాలిక గుడిసెలను వేసుకోవడం జరిగిందన్నారు. అయితే అప్పట్లో అధికారులు దౌర్జన్యంగా నిరుపేదలను ఖాళీ చేయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పేదల పక్షాన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు దాఖలు చేసినట్లు చెప్పారు. న్యాయస్థానం నాలుగు నెలల లోపల ఇంటి పట్టాలతో పాటు అందరికి ఇళ్లను ముంజూరు చేయాలని అధికారులకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అయితే ఇప్పటి వరకు హైకోర్టు ఉత్వర్వులను అధికారులు పాటించక పోవడంతో మరో సారి ఆందోళనకు సిద్ధం కావడం జరిగిందన్నా రు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని పేదలందరికి ఇంటి పట్టాలను, ఇండ్లను మంజూరు చేయిండంతో పాటు ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్న పేదలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించక పోతే వచ్చే మున్సిపల్ ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. అనంతరం హై కోర్టు ఉత్తర్వుల కాపీతో పాటు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని కోరుతు వినతిని డిప్యూటి తహసీల్దార్ మైసుద్దీన్ కు ఇచ్చారు. హై కోర్టు సూచనల మైరకు నాలుగు నెలల్లో అందరికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, సిపిఎం నాయకులు రాజప్ప, ఇండ్ల పోరాట కమిటీ నాయకులు సరస్వతి, జ్యోతి, నాజియా, చంద్రమ్మ, రామాంజి, గంగమ్మ, మూర్తి, హనుమంత రాయుడుతో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నెత్తుకుప్పం పంచాయతీలో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు :జె డి జగన్

ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని నెత్త కుప్పం పంచాయతీలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జె డి జగన్ అన్నారు. దాదాపు కోటి రూపాయల పైచిలుక నిధులను నెత్త కుప్పం గ్రామపంచాయతీకి కేటాయించడంతో గత రెండు నెలలుగా సిసి రోడ్, కల్వర్టులు పాఠశాల ప్రహరీ గోడ, పాఠశాలలో బాత్రూమ్స్ నిర్మాణ పనులు శుక్రవారంతో పూర్తి చేశామని జేడీ జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తక్కువ కాలంలోనే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి నెత్త కుప్పం పంచాయతీ అభివృద్ధి పనులకు కోటి రూపాయల పైచిలుక నిధులు కేటాయించడం ఆయన మాటకు నిదర్శనమని కొనియాడారు. కోటి రూపాయలు నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి ఆలయం వరకు, తిరుపతి అనుపల్లి ప్రధాన రహదారి నుంచి నెత్త కుప్పం గ్రామం వరకు సిసి రోడ్లు వేయడం, గత ఎన్నో సంవత్సరాలుగా ప్రధాన రహదారిలో కల్వర్టులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పలు గ్రామాల ప్రజలు అభ్యర్థుల మేరకు కల్వర్టుల నిర్మాణం, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకుల, విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని, చంద్రగిరి నియోజక వర్గం అభివృద్ధి పనులు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్న పూర్తి సహాయ సహకారాలతో సర వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నెత్త కుప్పం పంచాయతీలో పనులను ఇంజనీరింగ్ డిఇ, ఏ ఈ లు పూర్తి పర్యవేక్షణ లో వారి సహాయ సహకారాలతో పూర్తి చేసామని తెలిపారు. నెత్త కుప్పం గ్రామ ప్రజల ఆకాంక్షకు నెరవేర్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, పంచాయతీ గ్రామప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియపరిచారు.




## వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి నియామకం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపుర వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి నియమితుల య్యారు. ప్రభుత్వం నుండి శుక్రవారం న అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి అత్యంత సన్నిహితులుగా మాలపాటి వెంకటరెడ్డి ఉన్నారు..

## నేడుమహాజన సభ సమావేశానికి హాజరు కండి: మేనేజర్ సంకీర్తన శ్రీ



ప్రజాభూమి, చంద్రగిరి

చంద్రగిరి మండలం, ఐతేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యాలయంలో 29 వ తేదీ శనివారం మహాజన సభ సమావేశానికి సభ్యులందరూ హాజరై సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిం చాలని చంద్రగిరి డిసిసి బ్యాంకు మేనేజర్ సంకీర్తనశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐతేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ యొక్కమహాజన సభసమావేశము విషయములను చర్చించి నిర్ణయములను తీసుకొనుటకు29తేదీ శనివారం ఉదయం 11.00 లకు ఐతే పల్లిలోని సంఘ కార్యాలయంలో జరుగుతుందని, సంఘ సభ్యులు మరియు సంబంధిత అధికారులు హాజరు కావలసినదిగా విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ఐక్యంగా జీవిస్తూ మత సామరస్యం చాటుదాం

### రంజాన్ మాసం అందరికీ పవిత్ర మాసం

### జాంపేట ఇఫ్తార్ విందులో మాజీ ఎంపీ భరత్ రామ్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మనమంతా ఐక్యంగా ఉంటూ మతసామరస్యాన్ని చాటిచెబుతామని పార్లమెంట్ మాజీ సభ్యులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పిలుపు నిచ్చారు. పవిత్ర రంజాన్ మాసం అందరికీ పవిత్ర మాసమని అన్నారు. స్థానిక జాంపేట ఆజాచౌక్ సెంటర్ లో తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు హబీబుల్లా ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీ భరత్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రంజాన్ మాసంలో చిన్న పిల్లలు దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకూ ముస్లిం సోదరులందరూ కఠిన ఉపవాసం ఆచరిస్తూ, నిష్టగా ఉంటారని అన్నారు. మూడువేలమంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా భోజనాలు ఏర్పాటుచేసారు. రుడా మాజీ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిల వడ్డీ పై 50 శాతం రాయితీకి విశేష స్పందన

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిల వడ్డీ పై 50 శాతం రాయితీకి విశేష స్పందన వచ్చిందని తెలిపారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. వడ్డీ పై 50 శాతం రాయితీ కేవలం ఈనెల ఆఖరు వరకే ఉందని ప్రజలు దీన్ని గమనించాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరుకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 10.50 కోట్ల రూపాయల పన్ను బకాయిలను వసూలు చేశారని ప్రజల నుండి విశేష స్పందన వస్తోందని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మార్చ్ 31 లోపు ఆస్తిపన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలు చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నగర పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అలాగే 286 సచివాలయాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పన్ను బకాయిలు చెల్లించుటకు క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## శిల్పారామంలో మూడు రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని శిల్పారామంలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగలు పురస్కరించు కొని మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్టు శిల్పారామ పరిపాలన అధికారి విశ్వనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక శిల్పారామంలో ఆయన సిబ్బందితో కలిసి కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీ ఆదివారం ఉగాది పండగ పురస్కరించుకొని వేదాంత హాస్పిటల్ వారి సహకారముతో బి.రాజా, శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే శాస్త్రీయ, జానపద నృత్యములు, అలాగే 31వ తేదీ రంజాన్ పండగ పురస్కరించుకొని వేదాంత హాస్పిటల్ వారి సహకారముతో యువకిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్,పులివెందుల వారి చిన్నారులచే సినీ మరియు జానపద నృత్యము లు,6 వ తేదీ శ్రీరామనవమి పండుగ సందర్భంగా బాష్యం స్కూల్ వారి సహకారముతో నందా, బాష్యం స్కూల్ పులివెందుల వారి చిన్నారులచే సినీ,జానపద నృత్యములు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు అలాగే డాక్టర్ వైయస్సార్ పులిమెల్ల లేక్ ఫ్రంట్ లో 31వ తేదీ రంజాన్ పండుగ సందర్భంగా శర్వాణ్, యస్.కె. ఫిల్మ్ స్టూడియో, విద్యా దీపం మూవి టీమ్ వారిచే సినీ,జానపద నృత్యములు , ఆరవ తేదీ శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే జానపద నృత్యములు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున పట్టణ గ్రామీణ ప్రజలు ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని శిల్పారామ పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమం లో శిల్పారామ ఏఈ వెంకటసుబ్బయ్య, ఫీల్డ్ సూపర్వైజర్లు ఇస్మాయిల్, సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్ రెడ్డి, సిబ్బంది ముని కిషోర్, రామచంద్రారెడ్డి,సాంబశివ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి ఇంటిపై దాడి తగదు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

వీరప్పనాయనపల్లె పంచాయతీ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ఇంటిపై దాడి తగదని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడంతో పాటు నినాదాలు చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు సుందర్ సుకుమార్, సీనియర్ కార్యదర్శులు ఓబులేసు, రాజీవ్ రెడ్డి, నారాయణ బాబు, చెన్నకేశవరెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు వచ్చేవారు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా కార్యాలయాల్లో మాట్లాడుకొని పరిష్కరించుకోవాలే తప్ప ఇళ్లపై దాడి చేయడం అనాగరికమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఉన్నతాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## పండుగ పూట పంచాయితీ సిబ్బంది పస్తులు ఉండాల్సిందేనా - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్




ప్రజాభూమి, వేంపల్లె

జిల్లాలోనే మేజర్ పంచాయితీ ఐన వేంపల్లి గ్రామ పంచాయితీలో గత నాలుగు నెలలుగా 90 మంది సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం దారుణమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని పారిశుధ్య సిబ్బంది కోడి కూయకముందే నిద్రలేచి పట్టణంలోని చెత్తా చెదారం, మురుగును శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని ప్రతి నిత్యం కాపాడే కార్మికులకు ఉగాది పండుగ ముందర జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని చెప్పారు. గతంలో గ్రామ పంచాయితీలో కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందనే ఆరోపణలు, విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఇక్కడికి ఏ అధికారి రావడం లేని కారణంగా పారిశుధ్య కార్మికుల పాలిట శాపంగా మారిందని అన్నారు. కావున జిల్లా పంచాయితీ అధికారులు స్పందించి వేంపల్లి గ్రామ పంచాయితీ సిబ్బంది పై మానవత్వంతో కనికరం చూపి జీతాలిచ్చి ఉగాది పండుగ జరుపుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు లక్ష్మిరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, నాగ ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, జనసేన యువనాయకులు శోక్కం మల్లికార్జున, రౌతు నాగేంద్ర, దేవా, పసుపులేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్ సర్వీస్ లను రెగ్యులేషన్స్ ప్రక్రియ పూర్తి చేయండి.

### జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణఖేడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొర్ల మాణిక్యం విన్నపం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి నారాయణ కి రాష్ట్ర కాంట్రాక్టు లెక్చరర్స్ ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల శుక్రవారం విన్నపం చేసారు.ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతూ కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల ఆధ్వర్యంలో రాష్ట్ర పురపాలకశాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ కి వినతి పత్రం అందజేశారు.జిల్లా సమీక్ష సమావేశానికి కాకినాడ కలెక్టరేట్ కి విచ్చేసిన జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పొంగూరి నారాయణ ను కలిసి వినతి పత్రం అందజేశారు.మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికీ, విద్యాశాఖా మంత్రి లోకేష్ దృష్టికి విషయం తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం,జి.విజయ్ కుమార్,మూర్తి,సతీష్,రామ్ కుమార్, ప్రతాప్ విజయారావు,తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా రిజిస్టర్ శ్రీనివాస్ రెడ్డి లను ఏ సి బి ట్రాప్.

### రెడ్ హేండే డ్ గా పట్టుకొన్న ఏ సి బి అధికారులు.




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఏసీబీ వలలో కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి ఏ సి బి అధికారులు ట్రాప్ చేసారు. భూమి రిజిస్ట్రేషన్ కోసం లక్ష రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హేండేడ్ గా పట్టునడం జరిగింది. రమేష్ అనే వ్యక్తి భూమి రిజిస్ట్రేషన్ కోసం వారు డబ్బులు డిమాండ్ చేయడం తో రిజిస్ట్రేషన్ కోసం వారు చెప్పినట్లు ఆ సొమ్ము తో వచ్చి కార్యాలయం జిల్లా రిజిస్ట్రార్ ఆనందరావు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి కి ఇస్తుండగా అధికారులు వారిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా వారిని ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు.

## నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు ఉచిత భోజన సరఫరా ...!

### ప్రభుత్వ వైద్య సంస్థల్లో శుద్ధమైన త్రాగునీరు, ఉచిత భోజనం, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం... ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...



ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం, నారావారిపల్లి ప్రభుత్వ వైద్యసంస్థల్లో చికిత్స పొందుతున్న రోగులకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు విచ్చేసిన ఎమ్మెల్యేకు వైద్యులు కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. వైద్యులకు నమస్కరిస్తూ పేరుపేరునా పరిచయం చేసుకొని పలకరించి ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆసుపత్రిలో మినరల్ వాటర్ సరఫరా సేవను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రోగులకు ఉచిత భోజన సౌకర్యాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సంస్థల్లో శుద్ధమైన తగునీరు, ఉచిత భోజనం, నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా కోటమే ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. "శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో లేకపోతే రోగులకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందుకే ఈ మినరల్ వాటర్ సరఫరా ద్వారా రోగులకు సురక్షితమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నాం" అని అన్నారు. "పేద మరియు అణగారిన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. రోగులకు పోషకాహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ ఉచిత భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం" అని అన్నారు. ఈ పథకంలో భాగంగా ఆసుపత్రిలో చేరిన రోగులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం పూర్తిగా ఉచితంగా అందించబడుతుంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఉచిత భోజనం, మినరల్ వాటర్ సరఫరా పథకాలకు మంచి స్పందన చూపుతున్నారు. "ఈ సదుపాయాలతో మేము ఆర్థికంగా కొంత ఉపశమనం పొందుతున్నాం. పోషకాహార భోజనం అందడం ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది" అని వారు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పేద, మధ్యతరగతి రోగులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని వైద్య నిపుణులు పేర్కొన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఈ సదుపాయాన్ని స్వాగతిస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ లక్ష్మీగిరి నాయుడు,డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ. రవికుమార్ , డాక్టర్ వంశీ,డాక్టర్ ఉమామహేశ్వర్,జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకట ముని,తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు, టిడిపి నాయకులు రమేష్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ రాయల్, శానంభట్ల తులసి రెడ్డి,దేవిలాల్,నిరంజన్ నాయుడు, శానం బట్ల సురేష్ రెడ్డి,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,మునిరత్నం రాయల్, రాజా రాయల్ ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వెంకట ముని,బిజెపి రాష్ట్ర నాయకుడు సుబ్రహ్మణ్యం యాదవ్,చైతన్య,తో పాటు కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో ఆటలను ప్రోత్సహించాలి

## యువతను చెడు వ్యవస్థనాల నుంచి దూరం చేయాలి ఎస్ ఐ- చెన్నారావు

ప్రజా భూమి, కామవరపుకోట



గ్రామీణ ప్రాంతాలలో ఆటల పోటీలను ప్రోత్సహించి యువతను చెడు వ్యవస్థ నుంచి దూరం చేయాలని తడికలపూడి ఎస్సై చెన్నారావు అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో తడికలపూడి చాంపియన్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్-2025 గత కొద్ది రోజుల నుంచి లూర్దు మాత కొండ వద్ద ఉన్న గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుంది ఇన్ని రోజులు జరిగిన మ్యాచ్ లో గెలుపొందిన విన్నర్లకు ఈరోజు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. గెలుపొందును విజేతల్లో మొదటి బహుమతి ఏలూరు సూపర్ కింగ్స్ వాళ్లకి టోపీ తో పాటు 33,333- రూపాయల క్యాష్ ప్రైస్ ఎమ్మార్వో గారు ఎస్ఐ ముఖ్య అతిథులుచే అందజేయడం జరిగింది. రెండవ బహుమతి మేదంద్రుపాలెం వారికి టోపీ తో పాటు 22,222- రూపాయలు క్యాష్ పై మూడో బహుమతి పూల11 సోల్జర్స్ వీరికి టోపీ తో పాటు155,555- రూపాయలు క్యాష్ ప్రైస్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామవరపుకోట మండల తాసిల్దార్ జి ఎలీషా తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి చెన్నారావు, పాస్టర్ దోమతోటి నతానియల్,బొంతు వెంకటేశ్వరావు తడికలపూడి మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ మెరుగు సుందర్రావు, విఆర్ఓ2 రమేష్, మొట్టికాయల నాగయ్య పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, వంగపండు శ్రీను, నల్లూరి సత్తిబాబు, మోటే పల్లి రామకృష్ణ, కరటూరి గంగాద్రి ప్రసాద్, మెరుగు హరి బాబు, హరీష్ కామవరపుకోట తాసిల్దార్ మరియు తడికలపూడి ఎస్సై మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎలాంటి గొడవలు లేకుండా ఇన్ని రోజులు జరపడం చాలా మంచి యువకులుగా ఇలాంటి మ్యాచులు మరెన్నో ఆరాలని ఈ గ్రామంలో ఉన్న ప్రజలు ఇంత ఆదరభిమానాలు క్రీడాకారులకు అందించి మరెన్నో గొప్ప గొప్ప క్రీడలను ఈ గ్రామంలో జరిగేలాగా క్రీడాకారులను ప్రోత్సాహించాలని తడికలపూడి ఎస్సై పిచెన్నారావు అన్నారు.

# జీలుగుమిల్లిలో 55 మంది దుకాణదారులకు ఓ గిరిజన నాయకుడు నోటీసులు జారీ

## బెంబేలుత్తుతున్న దుకాణదారులు -స్థానిక శాసనసభ్యులకు వేడుకలు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏళ్ల తరబడి జీలుగుమిల్లి మండలంలో స్థానికంగా చిన్నచిత వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్న వ్యాపారస్తులను నోటీసులతో బెదిరిస్తున్న విషయాన్ని స్థానిక శాసన సభ్యులకు వ్యాపారస్తులు మొరపెట్టుకున్నారు. ఈ నోటీసులకు దుకాణాదారులు గగ్గోలు పెడుతూ స్థానిక పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి,తమకు న్యాయం చేయాలని, తమ కుటుంబాలను రోడ్లమీద పడవేయవద్దని వేడుకుంటున్న గిరిజనేతరులు. ఏజెన్సీలో 1/70 కి ముందే ఏళ్ల తరబడి ఇదే ప్రాంతంలో నివాసం ఉంటూ తమ కులవృత్తులు, వ్యాపారాలు, చేసుకుంటూన్నామన్న గిరిజనేతరులు. ఏజెన్సీలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేస్తున్నప్పుడు,1935 -2ఫ్ లా ను ఎందుకు అమలు చేయడం లేదు అంటున్న గిరిజనేతరులు.ఏళ్ల తరబడి ఈ నోటీసులు జారీ చేస్తూ తమ వద్ద డబ్బు దండుకుంటున్న ఓ గిరిజన నాయకుడు. ఆ గిరిజన నాయకుడు నుండిమమ్మల్ని కాపాడాలంటూ స్థానిక శాసన సభ్యులకు వినత పత్రం అందజేశారు.

# కూటమి ప్రభుత్వం గెలుపు తో మొక్కును తీర్చుకున్న బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి బాబ్జి

ప్రజాభూమి,వెలేరుపాడు



వెలేరుపాడు మండలం రుద్రం కోట గ్రామానికి చెందిన, మండల బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి 2024, లో కూటమి ప్రభుత్వం గెలవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి లోకి రావాలి అంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావాలని కోరుతూ ఎలక్షన్ టైం లో, అందరకి ఆరాధ్య దైవమైన ద్వారాకా తిరుమల లో కొలువై ఉన్న శ్రీ ఏడుకొండల స్వామివారిని కోరుచు మొక్కటం జరిగినది.కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో గెలిచినతరుణం లో స్వామి వారి కొండకు వొచ్చి తలనీలాలు ఇస్తాను అని ఆ రోజు స్వామి వారిని కోరగా వారి అనుగ్రం తో ప్రజలు అత్యధిక భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించటం జరిగినది. గెలుపొందిన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడినది.ఇందుకు ద్వారాకా తిరుమలలో కొలువై ఉన్న ఏడుకొండల స్వామి వారి సన్నిధిలో తల నీ లాలు సమర్పించటము జరిగినది.

# బుట్టాయిగూడెం మండల వైసీపీ కన్వీనర్ గా అల్లూరి రత్నాజీ రావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



బుట్టాయగూడెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా అల్లూరి రత్నాజీరావు మరోసారి నియమితులయినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆరేటి సత్యనారాయణ తెలిపారు. బుట్టాయిగూడెం లో శుక్రవారం ఆరేటి సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పార్టీ మండల కన్వీనర్ గా మరోసారి రెడ్డి గణపవరం కు చెందిన అల్లూరి రత్నాజీ రావును పార్టీ నియమించినట్లు చెప్పారు. గత రేలుగా వైసిపి పార్టీకి రత్నాజీరా అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మండల కన్వీనర్ గా రత్నాజీరావుకు కొనసాగింపు లభించిందని అన్నారు. అల్లూరి రత్నాజీరావు నియామకం పట్ల మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మి,ఆరేటి సత్యనారాయణ, ఎంపీపీ కారం శాంతి, గుగ్గులోతు మోహన్ రావు,జడ్పిటిసి రామ తులసి, కరాటం కృష్ణ స్వరూప్,బానోతు కృష్ణ నాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు కార్యకర్తలు రత్నాజీరావును కలిసి అభినందనలు తెలిపారు.

# దారి దోపిడీదారులు చే హత్యకు గురైన బిసి సోదరుడు

ప్రజాభూమి, తెనాలి సిటీ


చింతకాయల సాయిశ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్.పి.ఐ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగరాజు ఆధ్వర్యంలో పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ ఆర్.పి.ఐపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తే బాబి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డ నాగమల్లి రాజు,ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని,రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని, హతుడు చింతకాయల శ్రీనివాస్ తల్లి చింతకాయల సుజాతకి 25 లక్షలు ఎక్స్గ్రేషియా, 5వేలు పింఛన్ అందించాలని అన్నారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తే బాబి ఈ కుటుంబాన్ని ఆర్థిక సాయం చేసి ఆదుకోవడమే కాక ప్రభుత్వ ఉద్యోగం కలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డ నాగమల్లి రాజు పాల్గొన్నారు.



# ఆంధ్ర లో ఆడపడుచులకు రక్షకరువైంది :అంజలి కేసును సింగిల్ జడ్జ్ విచారించాలి

**మాజీ శాసనసభ్యులు - బాలరాజు**

ప్రజా భూమి, జీలుగుమిల్లి/ రాజమహేంద్రవరం,



కూటమి ప్రభుత్వంలో ఆడపడుచులకు రక్షణ కరువైందని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు.జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం గ్రామానికి చెందిన నల్లపు అంజలి రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ యందు చికిత్స పొందుతున్నారు ఈరోజు మార్గాన్ని భరత్ తో కలిసి అంజలిని పరామర్శించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అంజలి రాజమండ్రిలో కిమ్స్ నందు డి -ఫార్మసీ ఫైనల్ ఇయర్ అవుతుందని, చాలా కాలం నుంచి అంజలిని గమనిస్తున్న జూనియర్ డాక్టర్ దీపక్ అనే వ్యక్తి అంజలితో లైంగిక వేధింపులకు పాల్పడి, అసభ్య పదజాలంతో, దురుసుగా ప్రవర్తించడాన్ని భరించలేక మనస్థాపన చెందిన అంజలి సూసైడ్ పాల్పడి చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మంచిగా చదువుకొని డాక్టర్ గా పేరు ప్రఖ్యాతలు పొందాల్సిన అంజలిని ఈ పరిస్థితుల్లో చూడాల్సి వస్తుందని అసలు అనుకోలేదని, ఒక డాక్టర్ గా సేవలందించాల్సిన అమ్మాయి ఈరోజు ఒక ప్రేమ ఉన్మాది వలన బలయిపోయిందిదని, చావు బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతుందని, ఆమె పరిస్థితిని చూస్తుంటే చాలా బాధ అనిపించిందని అన్నారు.ఎవరైతే ప్రేమ ఉన్మాది జూనియర్ డాక్టర్ దీపక్ ఉన్నాడొ వాడిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని, అంజలికి, అంజలి కుటుంబానికి న్యాయం చేయాలని తెల్లం బాలరాజు , మార్గాన్ని భరత్ డిమాండ్ చేశారు.ప్రేమ ఉన్మాది దీపక్ అనే వ్యతిని యుద్ధ ప్రాతిపదికన పట్టుకొని వాడ్ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, అవసరమైతే ఉరితీయాలని, ఇటువంటి సంఘటనలు ఎప్పుడు రాష్ట్రంలో జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కేసును యాజమాన్యం మరియు దీపక్ నీరు గార్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో గాని, సిట్టుతో గాని సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలో రాష్ట్రంలో మహిళలకు భద్రతా లేకుండా పోయిందని ఈ పది నెలల కాలంలో రాష్ట్రంలో ఎక్కడికక్కడకు దారుణాలు హత్యలు దాడులు చేస్తూ పరిపాలన గాలికి వదిలేసారని బాలరాజు దుయ్యబట్టారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

**క్రైస్తవ సంఘాలు, ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాలు డిమాండ్.**

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని క్రైస్తవ సంఘాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.. కొద్ది రోజుల క్రితం రాజ మండ్రి వద్ద జాతీయ రహదారి సమీపంలో అను మాన స్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని , పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని జాతీయ ఆదివాసి పాస్టర్ ఐక్యవేదిక, ప్రజా సంఘాలు , ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బుట్టాయిగూడెం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. డిప్యూటీ తహసిల్దార్ పి. రమేష్ కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి జాతీయ ఆదివాసి పాస్టర్ ఐక్యవేదిక గౌరవ సలహాదారు మడివి జోసఫ్, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకుడు ఎస్. రామ్మోహన్, గిరిజన సంఘం నేత తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా విభిన్న మతాలు , విభిన్న కులాలు, సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన భారత సమాజంలో క్రైస్తవ బోధకుడు పి..ప్రవీణ్ కుమార్ అర్థాంతరంగా జాతీయ హైవేలో అనుమానస్పదంగా మరణించడం దురదృష్టకరమని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణం పై రెండు తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవులకు,మైనారిటీలకు, దళితులకు, ఆదివాసీలకు ప్రజాస్వామిక వాదులకు, తీవ్రమైన అనుమానం ఉందని, ఈ అనుమానం నివృత్తి చేయడానికి ప్రభుత్వం సమగ్ర దర్యాప్తును చేయాలని అన్నారు. సంఘటనపై సిబిసిఐడి ద్వారా ఎంక్వయిరీ చేయిస్తే వాస్తవాలు బయటపడతాయని ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలో మతోన్మాదులు క్రైస్తవ సంఘాలపై, మైనారిటీలపై, దళితులు, ఆదివాసీలపై విపరీతమైన దాడులు కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే భారత దేశంలో ఎన్ డి ఏ , కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వివిధ మతాలపై, కులాలపై, ప్రజాస్వామ్య వాదులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక నాయకులు గుండి ఫిలిప్, కలుము సీయోను, కలుము ఏసీపు, సిఐటియు నాయకులు మొడియం నాగమణి, ఆదివాసి భారత మహాసభ నాయకులు మడకం రామారావు, కూరం సత్యనారాయణ, కోరం ఏలియా , సరియం రాంబాబు, కుంజ సీయోను కుమార్, పూణెం శేఖర్ బాబు, పోలోజు దావీదు, బేలం కరునెలు, తెల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంజలి సూసైడ్ వెనుక ఎవరున్నా ఎంతటి వారున్న వదిలేదు లేదు

**- కూటమి ప్రభుత్వ సీరియస్ గా తీసుకుంది**
**- పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



అంజలి కేసు విషయం కూటమి ప్రభుత్వ సీరియస్గా తీసుకుందని, దీని వెనుక ఎవరన్నా కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. ఐసియూలో వెంటిలేటర్ పైచికిత్స పొందు తున్న అంజలి, విధి నిర్వహణలో ఉండగా ఆత్మ హత్యాయ త్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ అంజలి, రాజమండ్రి కిమ్స్బొల్లినేని ఆసుపత్రికివెళ్లి పరామర్శిం చిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .కిమ్స్-రాజమండ్రి లో పనిచేసే దీపక్ అనే సూపర్ వైజర్ టార్చర్ పెట్టడంతో సూసైడ్ కు యత్నించిన అంజలి, వివరాలు అడిగి తెలుసు కుంటున్న శాసన సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు.కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుం టాం అని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.మీరు అధైర్య పడవద్దు మీకు నేను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు .కిమ్స్ వైద్యనిపుణులతో ప్రస్తుత అంజలి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యానికి చెప్పారు.విషయం గురించి ఆసుపత్రి నుండి హోం మినిస్టర్ కి,డీస్పీ తో ఫోన్ లో మాట్లాడి ఈ చర్యకు పాల్పడ్డ వారిపై త్వరితగతిన విచారణ జరపాలని కోరారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం లో కచ్చితంగా న్యాయం జరుగుతుంది, ఈ విషయం అవ సరమైతే సీఎం దృష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తీసుకువెళ్లిన న్యాయం జరిగేలా చూస్తామని కుటుం బానికి, మీడియా ముఖంగా భరోసా కల్పిం చారు. హాస్పిటల్ యాజమాన్యాన్ని వెంటనే నాగ అంజలి ప్రస్తుత పరిస్థితి గురించి బుల్లెట్ విడుదల చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పోలవరం నియోజవర్గం నుండి వెళ్లిన వందలాది మంది కార్యకర్తలు, అంజలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంజలి ఘటనపై సిట్ తో దర్యాప్తు చేయించాలి

**-ఇంత జరిగినా హెూమ్ మంత్రి ఎందుకు రాలేదు ?**
**-కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు రక్షణ కరువైంది**
**-ఈవీఎం ఎమ్మెల్యే పచ్చి అబద్ధాలు మాట్లాడుతుంటే ఎలా?**
**- అంజలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం**
**- వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎంపీ భరత్ రామ్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,




లైంగిక వేధింపులు భరించలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఫార్మా కాలేజీ విద్యార్థిని అంజలి ఘటనకు సంబంధించి, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నియమించి సమగ్ర విచారణ జరిపించాలని పార్లమెంట్ మాజీ సభ్యులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. 23వ తేదీన సంఘటన జరిగితే మూడవ రోజు వరకు అసలు కేసు వెలుగు చూడలేకపోవడం దారుణమన్నారు. పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తో కల్సి అంజలి కుటుంబాన్ని కల్సిన అనంతరం భరత్ మీడియాతో మాట్లాడారు. వేకురోనీమ్ 10 ఎంజి ఇంజక్షన్ తీసుకుంటే బ్రెయిన్ డెడ్ అయ్యే అవకాశం ఉందని, అయితే బ్రెయిన్ డెడ్ అయినట్లు ఒకరు, ఇంకా లేదని మరొకరు చెప్పడం వింతగా ఉందన్నారు. అసలు ఇంత ప్రమాదకరమైన ఇంజక్షన్ ఆమె చేతికి ఎలా వచ్చింది, ఇంజక్షన్ ఆమె చేసుకుందా, ఎవరైనా చేసారా , అసలు సిసి పూజిత లో ఏముంది వంటి విషయాలన్నీ వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

అలాగే 23 వ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు , వివరాలు పంపించాలని కుటుంబ సభ్యులకు పోలీసులు ఇచ్చిన పత్రంలో ఉందని, అయితే 24వ తేదీన ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు పత్రికా ప్రకటనలో ఉందని భరత్ ప్రస్తావించారు. సెక్షన్లు కూడా మార్చారని ఆయన అన్నారు. హాస్పిటల్ వాళ్ళు ఇచ్చే వివరణలో క్లారిటీ లేదని ఆయన అన్నారు. ఇవన్నీ చూస్తుంటే, ఎవరినో కాపాడ్డానికి తాత్సారం చేస్తున్నట్లు కన్పిస్తోందని భరత్ అనుమానం వ్యక్తం చేసారు. ఈవీఎం ఎమ్మెల్యే ఇక్కడకు వచ్చి ఏదేదో మాట్లాడ్డం, ఈ కేసులో అరెస్ట్ కాబడిన దీపక్ తెలుగుదేశం నాయకుని అల్లుడు కావడం ఇవన్నీ చూస్తుంటే అనుమానం కలుగుతోందని ఆయన అన్నారు. అందుకే సిట్ నియమించి సమగ్ర విచారణ చేయించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందని భరత్ విమర్శించారు. ఎన్నికల సందర్భంగా మహిళలకు రక్షణ కల్పిస్తామని చెప్పి, ఇప్పుడు చేస్తున్నదేమిటని ఆయన ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా, హెూమ్ మంత్రి రాకపోవడం వింతగా ఉందన్నారు.

'నీకు ఇద్దరు ఆడపిల్లలు, నేను పరిధి దాటానంటే' అని నన్ను ఉద్దేశించి ఈవీఎం ఎమ్మెల్యే అన్నారని భరత్ వాపోయారు. తననే ఇలా అంటే, మామూలు జనం పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టి మహిళలంటే, ఆడపిల్లలంటే ఎంత చులకనో అర్ధం చేసుకోవాలన్నారు. అంజలి ఆత్మహత్యా యత్నం ఘటనపై ఫార్మసీ కాలేజీ విద్యార్థులు మొన్నటి రోజున ఆందోళన చేస్తుంటే, తెల్సి వచ్చానని ఆయన పేర్కొన్నారు. ఇది తెలుసుకోకుండా తానే ఆందోళన చేయించినట్లు ఈవీఎం ఎమ్మెల్యే చెప్పడం దారుణమన్నారు. అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని అయన విమర్శించారు. అంజలి ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతూ సూసైడ్ నోట్ రాసిన అంశాలు చూస్తే, ఆమె ఎంతగా బాధ పడిఉంటుందోనని ఆయన విచారం వ్యక్తంచేసారు. అవయవాలు దానం చేయాలని రాసినందున, ఆమె కోరికను నెరవేర్చడానికి ఆమె తల్లిదండ్రులు ముందుకు రావాలని ఆయన సూచించారు. అంజలి కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరత్ చెప్పారు. సిట్ తో గానీ సిట్టింగ్ జడ్జితో గానీ విచారణ జరిపించాలి :బాలరాజు

అంజలి ఆత్మహ్యత్యా యత్నం ఘటనకు సంబంధించి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిట్ తో గానీ, సిట్టింగ్ జడ్జితో గానీ విచారణ జరిపించి, అంజలి కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డిమాండ్ చేసారు. కష్టపడి చదువుకునే మధ్యతరగతి అమ్మాయి ఇలా అయిపోవడం మనసు తరుక్కుపోతోందన్నారు కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఈ తొమ్మిదినెలల కాలంలో మహిళలపై జరిగిన దారుణాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. అంజలి కేసు విషయంలో కూడా నీరుగార్చడానికి చూస్తున్నట్లు కన్పిస్తోందని ఆయన ఆరోపించారు. మాజీ ఎంపీ భరత్ ఆమె కుటుంబానికి అండగా నిలబడి పోరాడడం వలన ఈ మాత్రం అయినా కదలిక వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్గం మొద్దు నిద్ర విడనాడి సమగ్ర విచారణ జరిపి, అంజలి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. దీపక్ ని కఠినంగా శిక్షించాలన్నారు.

# మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

## వృద్ధులకు కళ్ళజోళ్ళు అందజేసిన యనమల దివ్య

ప్రజాభూమి తుని



ప్రజా అవసరాలను గుర్తెరిగి తదనుగుణంగా ప్రభుత్వ పరంగానూ, లేదంటే సేవా సంస్థల సహాయ సహకారాలతో తుని ఎమ్మెల్యే యనమల దివ్య స్పెషల్ క్యాంపైన్లు ఏర్పాటు చేస్తూ ప్రజా నేత అనిపించుకుంటున్నారు. కంటి సంబందిత వ్యాధులతో వైద్య సేవల కోసం ఎదురు చూస్తున్న పేదల అవసరాలను గుర్తించిన ఎమ్మెల్యే దివ్య కంటివైద్య శిబిరాన్ని సంకల్పించారు. ఎమ్మెల్యే యనమల దివ్య పిలుపు మేరకు ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఆర్కే కుమార్ స్పందించారు. ఈనేపథ్యంలో తునిలోని అతిథి ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన మెగా ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే యనమల దివ్య ప్రారంభించారు. ఈశిబిరానికి విశేషస్పందన లభించింది. వందలాది మందికి డాక్టర్ ఆర్కే కుమార్ నేతృత్వంలోని వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్నా వారిని గుర్తించి అందుకు ఏర్పాట్లు చేసారు. మిగతా వారికి ఎమ్మెల్యే యనమల దివ్య చేతుల మీదుగా కంటి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు తరుచూ నిర్వహించాలనికోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, యనమల లక్ష్మణరావు మాజీ చైర్మెన్లు ఇనుగంటిసత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, ఇన్ చార్జ్ చైర్ పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి, మల్ల గణేష్, కుక్కడపు బాలాజీ, గంట్ల చిన్నారావు, తటవర్తి రాజా, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, నార్ల రత్నాజీ పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం- వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి గ్రామంలో గురువారం రాత్రి అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మొగిలి పెద సత్తిబాబు, మొగిలి కృష్ణ కుటుంబాలను వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. గిరిబాబు వద్ద బాధిత కుటుంబాలు సర్వం కోల్పోయామని మా జీవనాధారం కోసం హైదరాబాదులో ఉంటున్నామని , రాత్రి అకస్మాత్తుగా ఇళ్ లు కాలిపోయాయని బంధువులు చెప్పడంతో గ్రామానికి వచ్చి చూసేటప్పటికి కట్టుకోవడానికి బట్టలు కూడా మిగలలేదని తమ గోడును వెల్లబోసుకోవడంతో సమస్యను తక్షణమే ఉన్నత అధికారులతో గిరిబాబు ఫోన్ లో మాట్లాడి ప్రభుత్వం తక్షణమే ఆదుకునేలా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబాలకు పక్కా ఇల్లుళ్ల నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహకారాన్ని అందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 కేజీలు బియ్యం, 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని గిరిబాబు అందజేశారు. ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు.

# జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన అడపా భారత్ బాబును గోకవరం మండలం గాదేలపాలెం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) గాదేలపాలెం ఎంపీటీసీ సభ్యులు గల్లా కృష్ణ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు

# అస్వస్థతకు గురైన నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గల్లా రాము

## పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



గోకవరం మండలం గాదెలపాలెం గ్రామానికి చెందిన జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గళ్ళ రామచంద్ర రాము (రాము) అస్వస్థతకు గురై ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. రామును శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, కన్నబాబు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, గునిపే భరత్, మడపాక అప్పన్నదొర, నాగం వెంకటపతి, ఈది అశోక్, బసవ చిన్న బాబు, గెద్దం బాబు, దిండి రాజు, మండిగ గంగాధర్, బద్ది సురేష్ పాల్గొన్నారు.

# జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా అడప భరత్ బాబు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా గోకవరం మండలం కామరాజుపేట గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ బాబును ప్రభుత్వం నియమించింది. ఆయన గోకవరం మండలంలో గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తున్నారు. గోకవరం మండలం జడ్పిటిసి సభ్యుడిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు విధేయుడుగా మంచి పేరున్న భరత్ బాబు మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైనందుకు పలువురు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భరత్ బాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని జగ్గంపేట మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.

# జిల్లాలో ప్రధాని సూర్యఘర్ పథకం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న 79 వేల షెడ్యూల్ కులాల కుటుంబాలకు ఏపీ ట్రాన్స్కో బ్యాంకర్ల సమన్వయంతో రానున్న మూడు నెలలలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చే యాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు ట్రాన్స్కో అధికారులు బ్యాంకర్లు తో సమావేశం నిర్వ హించి జిల్లాలో ఇప్పటి వరకు సూర్య ఘర్ పథకానికి అర్హులైన వారి జాబితాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడకం ఉన్న 79 వేల షెడ్యూల్ కులాల కుటుం బాలు ఉన్నాయని వీరిలో 23 వేల కుటుంబాలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు రూఫ్ టాప్ లు ఉన్నాయని మిగిలిన వారికి ప్రభుత్వ నోటిఫైడ్ స్థలాలలో సూర్య ఘర్ విద్యుత్ సరఫరా ప్లాం ట్లను ఏర్పాటు చే యాల ని ఆదేశించారు. ఒక కిలోవాటుకు కేంద్ర ప్రభుత్వం 30,000 సబ్సిడీ రూపంలో అందించగా మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుం దని తెలిపారు. రెండు కిలోవాట్ల వినియోగం ఉన్నవారు కేంద్ర ప్రభు త్వం నుండి 60 వేల వరకు సబ్సిడీలు పొంద వచ్చునని మిగిలిన సొమ్ము బ్యాంకు రుణంగా అందిస్తుందన్నారు అయితే లబ్ధిదారుడు రెండు కిలోవాట్లకు అయ్యే ఖర్చు 1,50,000 లో 10 శాతం అనగా 15 000 వాటాగా ముందుగా చెల్లించాలన్నారు. మిగిలిన సొమ్మును ఏడు శాతం వడ్డీతో బ్యాంకు రుణంగా మంజూరు చేస్తుందని 10 సంవ త్సరాల లోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుం దన్నారు. రాయితీ సొమ్ము మినహా మిగిలిన బ్యాంకు రుణాన్ని తిరిగి సకాలంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ వాయిదా సొమ్ము కరెంట్ బిల్లు స్థాయిలోనే ఉం టుందని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క యూనిట్ 25 సంవ త్సరాలు పాటు మన్ను తుందని తెలిపారు. అదేవిధంగా మూడు కిలోవాట్లు ఏర్పాటు చేసుకునే లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం 78,000 రాయితీని ఇస్తుందన్నా రు. రానున్న మూడు మాసాలలో అన్ని కేటగి రీలో కలిపి 75000 యూనిట్లు నెలకొల్పాలని జిల్లా కలెక్టర్ లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు అనుగుణంగా కార్యాచ రణ ప్రణాళికలు రూ పొందిం చాలని ట్రాన్స్కో అధికారు లను బ్యాం కర్లను కోరారు. యూనిట్ ఏర్పాటు చేసిన పిదప వినియోగ దారుడు వాడకం పోను మల్టీ మీటర్ ద్వారా మిగిలిన యూనిట్లు గ్రిడ్డుకు జనరేట్ అవుతాయని ఒక్కొక్క యూనిట్కు రెండు రూపాయలు చొప్పున తిరిగి విని యోగదారులకు చెల్లించే వెసులుబాటు ఉందన్నా రు. రూఫ్ టాప్ లేని వారికి బహిరంగ ప్రదే శాల్లో పది మెగా వాట్లు తరహా యూనిట్లు నెలకొల్పి ఆ యొక్క విద్యుత్తును సమీప సబ్ స్టేషన్ లకు సరఫరా చేస్తారన్నారు. . ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్ ఇ ఎస్ రాజబాబు ఎల్ డి ఎం కేశవ వర్మ తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన అడప భారత్ బాబును ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో నూతనంగా జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన అడపా భరత్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అడపా భరత్ బాబును పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారత్ బాబు మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు రుణపడి ఉంటానని ఆయన సూచనలు సలహాలతో ఆయన ఆశీస్సులతో జగ్గంపేట మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి పథంలో నడిపించి రైతులకు అన్ని విధాలా సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, కన్నబాబు, మారిశెట్టి రాధా, రామకుర్తి నరసింహ, రాయి సాయి, మండపాక అప్పన్న ఈదొర, కొండ్రోతు శ్రీను, గల్లా శ్రీను, షేక్ వల్లి, మండిగ గంగాధర్, చిక్కం సాయి, మైలవరపు రఘు, బొల్లగుంట రాజారెడ్డి, మచ్చర్ల బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను సత్కరించిన దళిత నేతలు

ప్రజా భూమి జగ్గంపేట



ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వహార్ కార్యదర్శి ధారా ఏసురత్నం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితముగా వర్గీకరణ జరిగింది దీనికి ఆధ్యుడు గౌరవనీయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ సత్కరించుకున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు జగ్గంపేట నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు తరఫున ప్రత్యేకమైన ధ న్య వా దా లు తెలియజేసుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ కాకాడ నూకరాజు మాదిగ, దూలపల్లి వెంకటరమణ మాదిగ, చీకట్ల నాగరాజు మాదిగ, ఆరుగొల్లు పండు మాదిగ, ధారా సుందరావు మాదిగ, మిట్టపల్లి సుధీర్ మాదిగ, ఆకుమర్తి సాల్మన్ రాజ్ మాదిగ, ప్రసాద్ మాదిగ, యర్రంపాలెం సర్పంచ్ బాదంపూడి ప్రకాష్ కారత్ మాదిగ, గోకవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, వెదురుపాక మాజీ సర్పంచ్ బొట్ట రామకృష్ణ, చీకట్ల రాజు పాల్గొన్నారు.

# గోకవరం విల్ పవర్ ఇన్స్టిట్యూట్ నుండి నవోదయకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

## ఆశీస్సులు అందించి ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని దీవించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గోకవరం



గోకవరం విల్ పవర్ ఇన్స్టిట్యూట్ నుండి ఆరుగురు విద్యార్థులు నవోదయ స్కూల్ కి ఎంపికయ్యారు. ఇన్స్టిట్యూట్ అధినేత రంది సత్యనారాయణ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద నవోదయ స్కూల్ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన కారం పవిత్రగీత మాధురి(1094171), ముత్యాల జగదీష్ ( 1094718) కడియపు రమ్య ( 1094634), బలస నిఖిల్ తేజ ( 1094783) చొక్కాకుల శ్రీ అఖిల్( 1069567) కరణం షణ్ము శ్రీ జయ్( 1094722) లకు జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో విద్యా ప్రమాణాలు గల నవోదయ స్కూల్లో ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి రాష్ట్రానికి సేవ చేయాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎంతో ఉన్నత స్థితికి ఎదగాలని విద్యార్థులకు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా విల్ పవర్ ఇన్స్టిట్యూట్ అధినేత రంది సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న నవోదయ, సైనిక్, ఇతర పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు విల్ పవర్ సంస్థ ముందు ఉంటుందని నవోదయలో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సుల కోసం ఇర్రిపాక రావడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రపు లక్ష్మణరావు, రంది శ్రీలక్ష్మి, గొర్రెల కృష్ణార్జున, మైలవరపు శ్రీనివాసరావు, మానెం రాజు, కరణం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో ఇచ్చిన మొక్కలు సంరక్షించాలి

## కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలి

### డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి


ప్రజాభూమి గండేపల్లి .




వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి ప్రతి గ్రామంలో మొక్కలను తమ రక్షించే బాధ్యత తీసుకోవాలని అదేవిధంగా కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ఎంపీడీవో నాతి బుజ్జి, ఏపీవో గంగాభవాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిడి అడపా వెంకటలక్ష్మి హాజరై మండలంలో జరిగిన అన్ని గ్రామాల ఆడిట్ ద్వారా వచ్చిన సమస్యలపై మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ మండలంలో ఉపాధి పథకం ద్వారా అన్ని విధాల సిబ్బంది ముందుంటున్నారని ఆమె అన్నారు. త్వరలో మరింత కృషిచేసి మొక్కలు నాటడం పని దినాలు పెంచడంపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఎన్ టి రాజాపురం, మల్లేపల్లి గ్రామస్తులు ఆయా గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లపై ఫిర్యాదు చేశారు. దీనిపై ఆమె విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, ఏపీడి విజిలెన్స్ అధికారులు, ఏవో చందర్రావు, ఈసీ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు తెలిపిన పలు అంశాలపై ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ పాల్గొని అధికారులు చర్చ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా అభివృద్ధి పై కోఆర్డినేషన్ మీటింగ్ జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి , రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ తో కలిసి పాల్గొన్న కాకినాడ పట్టణ అభివృద్ధికి జిల్లా అభివృద్ధికి వివిధ ప్రణాళికలు పై చర్చ నిర్వహించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పట్టణ ఎమ్మెల్యే కొండబాబు తదితర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలి

**-బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్**



ప్రజాభూమి, హిందూపురంటౌన్

చట్టాలపై ప్రజలు విస్తృత స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని హిందూపురం సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ సూచించారు. సమాజం లోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. శుక్రవారం చిలమత్తూరు మండల పరిధిలోని వడ్డి చెన్నంపల్లి లో బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు అనే అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణమూర్తి, ఏపీఎం సువర్ణ, ఏపీపీ ఇందాద్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాటిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా పిల్లల ప్రవర్తన పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు వివాహాలు చేయడం నిషేధం అన్నారు. అలా ఎవరైనా వివాహాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. దీనికి తోడు చిన్న పిల్లలు, మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన తరమైన శిక్షలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎక్కడైనా అలాంటి అఘాయిత్యాలు చోటు చేసుకుంటే తప్పకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇకపోతే న్యాయవాదులను ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించుకోలేని ప్రజలకు ఉచిత న్యాయ సహాయం పొందేందుకు కూడా అవకాశం ఉంటుందని తెలియజేశారు. దీనికి తోడు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. న్యాయస్థానాల పరిధిలో నిర్వహించే ఇలాంటి సదస్సుల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలని సూచించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి శ్రీధర్ ను మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, మురళి, రవిచంద్ర, ఈశ్వరప్ప, ఎస్సై మునీర్ అహ్మద్, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనపై జాబ్ మేళా నిర్వహణ

**- హాజరైన 14 కంపెనీల ప్రతినిధులు- 94 మంది ఉద్యోగార్థులు వివిధ కంపెనీలకు ఎంపిక**




ప్రజాభూమి, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో.. స్థానిక నలంద డిగ్రీ కళాశాల యాజమాన్యం సహకారంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా అనంతపురం నియోజకవర్గ పరిధిలోని అభ్యర్థులకు జాబ్ మేళాను నిర్వహించారు. శుక్రవారం స్థానిక నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ జాబ్ మేళాకి 14 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. సుమారు 156 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా, 94 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సూర్యనారాయణ, నైపుణ్యాభివృద్ధి సిబ్బంది జగన్, సంజామల రఫీ, నారాయణస్వామి, కళాశాల సిబ్బంది హాజరయ్యారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను నియంత్రించాలి


**-స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపాలి-మోకాళ్లపై నిలబడి నిరసన**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

అదనపు చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరిట పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకులు జెడ్పీ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని, సెకి ఒప్పందాలను, ప్రజలపై మోపిన విద్యుత్ భారాలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్ లో మండుటెండను సైతం లెక్కచేయకుండా మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం జెడ్పీ శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, సిఐటియు పట్టణ కన్వీనర్ రాము మాట్లాడుతూ, నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి కూటమి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను నియంత్రిస్తామని హామీ ఇచ్చి ఆ హామీలను తుంగలోకి తొక్కారని విమర్శించారు. అదనపు చార్జీలు సర్దుబాటు చార్జీల పేరిట 2022-2023 సంవత్సరాల విద్యుత్ బిల్లులను సర్దుబాటు చార్జీల పేరిట నేటి బిల్లులో కలిపి రెట్టింపు బిల్లులు వసూలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు తగ్గించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, విద్యుత్ ఛార్జీలు తగ్గించడంలోనూ విఫలమయిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుందని ఆరోపించారు. టిడిపి కూటమి ప్రభుత్వం కూడా వైకాపా పంథాలోనే ప్రజా వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తోందని, దీనికి తగిన మూల్య %శీ% చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మంత్రి లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగులగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపో యారా అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ. 15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని పేర్కొన్నారు. సెకి ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉందని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి అదనపు చార్జీలు, సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్ బిగింపు వంటి వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ సిపిఎం పార్టీ నాయకులు రాజప్ప, ఫ్రీ కాట్ మిల్లు బి యూనియన్ నాయకులు నందీశ్వర, శివకుమార్, లక్ష్మయ్య, ఆనంద్, గోపాల్, బైలప్ప, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు రామాంజి, నరసింహులు, రాయుడు, మూర్తి, మహిళలు నాజియా, సరస్వతి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 24 వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రబాబు శుక్రవారం తన వార్డులో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డిల సూచనల మేరకు తన వంతుగా పారిశుద్ధ్య కార్మికులకు సహాయం అందించాలని సంకల్పించి సరుకులను పంపిణీ చేశానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగేంద్ర ప్రసాద్, నాగరాజు, రవి, గంగ తదితరులు పాల్గొన్నారు.

# “అనంత” నగరంలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ ఏర్పాటు చేయండి

**కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము/న్యూ ఢిల్లీ



స్థానిక మున్సిపల్ కార్పొరేషన్‌లో సమగ్ర భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం) ఏర్పాటు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి.లక్ష్మీనారాయణ కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి కలిశారు. సందర్భంగా ఆయన కేంద్రమంత్రితో మాట్లాడుతూ, అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్) 2.0 పరిధిలో 100 శాతం పారిశుధ్య నిర్వహణ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అనంతపురంలో మురుగు నీటి సమస్యలు ఇంకా తీవ్రంగా ఉన్నాయని, భూగర్భ మురుగునీటి వ్యవస్థ అవసరాన్ని వివరించారు. నగరంలో సరైన భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల, ఇళ్ల నుండి వెలువడే మురుగు నీరు నేరుగా ఓపెన్ డ్రైన్స్‌లోకి వెళ్ళిపోతున్నాయని, తద్వారా మరువ వంక (30 శాతం), అలాగే నడిమివంక (70శాతం) తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. ఈ కాలుష్యం తడకలేరు నది, సింగనమల చెరువును ప్రభావితం చేసి, తాగునీటి వనరులను, వ్యవసాయాన్ని దెబ్బతీస్తోందని తెలిపారు. ఈ మురుగునీటికి అదనంగా అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు డ్రైనేజీ మార్గాలను కుదించుకు పోయేలా చేయడం వల్ల నగరంలో నీటి నిల్వలు పెరిగి, వర్షాకాలంలో.. ఇళ్లలోకి నీరు చేరడం వంటి భీకర పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల నీటి సంబంధిత వ్యాధులు, దోమల సమస్య, భూగర్భ జల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం, అనంతపురం నగరానికి భూగర్భ మురుగు వ్యవస్థతో పాటు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మంజూరు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిని ఎంపీ కోరారు. ఈ ప్రతిపాదనకు మద్దతుగా.. అమృత్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా, ఈ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన ఆమోదించి అమలు చేయాలని, తద్వారా నగరంలోని పారిశుధ్య, పర్యావరణ పరిస్థితులు మెరుగుపడి, ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు ఏర్పడాలని ఎంపీ అభిప్రాయపడ్డారు.

# ‘అనంత’లో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలి

**‘ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి రంజిత్ సింగ్ ను కోరిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అనంత ఎంపీ తో పాటు ఉన్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము/న్యూఢిల్లీ



అనంతపురంలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలని అనంతపురం ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి రంజిత్ సింగ్ ను కోరారు. శుక్రవారం న్యూఢిల్లీలో కార్యదర్శి రంజిత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా ఎంపీలు కలిసి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగం (ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్) అభివృద్ధిలో భాగంగా ఆహార ప్రాసెసింగ్ పథకాల అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధానంగా ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రామాణీకరణ (పీఎం ఎఫ్ఎంఈ) పథకం అమలు, ఇందులో భాగంగా తిరుపతి, విశాఖపట్నం జిల్లాల్లో మంజూరైన రెండు ఇన్‌క్యుబేషన్ సెంటర్ల ప్రగతి గురించి చర్చించారు. తిరుపతి ఇన్‌క్యుబేషన్ సెంటర్ త్వరలో ప్రారంభం కానుందని, ఇది ఆ ప్రాంతంలోని సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుందనీ అన్నారు. అలాగే, పీఎం ఎఫ్ఎంఈ, ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన (పిఎంకెఎస్వై) పథకాల అమలును మరింత మెరుగుపరచే వ్యూహాలు, నిధుల సద్వినియోగం, అనంతపురం జిల్లాలో ప్రధానంగా ఉద్యాన పంటల అభివృద్ధి కోసం జిల్లాలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు కు శ్రీకారం చుట్టాలని, మరింత మందికి వీటి ప్రయోజనాలు అందేలా చేయడం వంటి అంశాలపై చర్చించారు. ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేసి, యువ పారిశ్రామికవేత్తలు, రైతులు, చిన్న తరహా వ్యాపారాలకు కొత్త అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని నొప్పి చేశారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మంచి వాతావరణం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు కావలసినంత భూమి సిద్ధంగా ఉందని, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలుగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 56వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా ఉండాలని, మంచి వాతావరణం కల్పించి పరిశ్రమలు జిల్లాలో మరిన్ని ఏర్పాటయ్యేలా అధికారులంతా చిత్తశుద్ధితో, వేగంగా పని చేయాలన్నారు. జిల్లాలో రూ.30.21 కోట్లతో ఏర్పాటయ్యే నూతన పరిశ్రమ ఎం/ఎస్ ఆస్ట్రో బేస్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థకు 21.52 ఎకరాల భూమి కేటాయించడమైనదన్నారు. ఇందుకోసం శరవేగంగా అన్ని శాఖలు స్పందించి సకాలంలో భూమి కేటాయింపు చేసేందుకు బాగా కృషి చేసిన ఏపీఐఐసీ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. అదేవిధంగా స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు తొందరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ఏడాది కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాల మంజూరు చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద వచ్చిన దరఖాస్తులను గడువులోపే పరిష్కరించాలని, పెండింగ్ ఉంచరాదన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద స్టేజ్ 1, 2 లో దరఖాస్తులు ఎలాంటి పెండింగ్ ఉండరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ మునిప్రసాద్, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నర్సింగరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిపిఒ నాగరాజు నాయుడు, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాప్సి ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ శుక్రవారం నల్ల రిబ్బన్లు చేతికి కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. దాదాపు 20 మసీదుల వద్ద ముస్లిం మైనార్టీలు నిరసన వ్యక్తం చేశారు. ముస్లిం ఐక్యవేదిక, అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమర్ ఫరూక్ ఖాన్ మాట్లాడుతూ, ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కు వ్యతిరేకంగా పార్లమెంట్ లో ఆమోదం కోసం చట్టం చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాన్ని నిరసిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పెద్దలు మౌలానా సజ్జాద్ నౌమానీ పిలుపు మేరకు దేశమంతటా ఈ నిరసన వ్యక్తం చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆస్తులు రైల్వేలు, బ్యాంకులు, అడవులు, విమానాశ్రయాలు అంబానీ, అదానీ లకు కట్టబెట్టినట్టే ముస్లిం సమాజం అల్లాహ్ పేరిట దానం చేసిన ముస్లి ఆస్తులు ముస్లిం సమాజం అభివృద్ధికి వినియోగిస్తుంటే ముస్లిం సమాజం అభివృద్ధిని జీర్ణించుకోలేని కేంద్రం ముస్లిం అభివృద్ధి ఆటంకం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన వక్ఫ్ సవరణ చట్టం అమలు చేయటానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్, చిరాగ్ పాశ్వాన్ ఈ బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ విధానాన్ని వ్యతిరేకించి ముస్లిం సమాజానికి బాసటగా నిలవాలని ముస్లిం ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం అధ్యక్షులు షేక్ షబ్బీర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, బిలాల్, అమీన్, అబ్దుస్సలాం, చిటిక్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ వసీంను “ఇస్లాం” నుంచి బహిష్కరించాలి

**ఇఫ్తార్ విందుకు వెళ్లొద్దని చెప్పడానికి నువ్వెవరు?**

**గత ఐదేళ్లలో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతుంటే ఏం చేశావు?**

**మైనార్టీలంతా టిడిపి వైపే ఉంటారంటూ మేయర్ కు జిల్లా టీడీపీ మైనార్టీ నాయకుల కౌంటర్**

ప్రజాభూమి, అనంతపురము




ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దంటూ ఇస్లాం మతానికి వ్యతిరేకంగా మాట్లాడిన మేయర్ వసీంను.. ఈ మతం నుంచి వెలివేయాలని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనారిటీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం బాషా, మైనార్టీ నాయకుడు ఖలందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ, మన దేశంలో సర్వ మతాలు ఒక్కటేనని, హిందువులు కూడా ఇఫ్తార్ విందులకు వస్తూ స్నేహభావంతో ఉంటారని అన్నారు. కానీ మత సామరస్యాన్ని దెబ్బ తీసే విధంగా ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దంటూ వసీం వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు గురించి మాట్లాడుతున్న మేయర్ వసీం.. గతంలో ఎన్ఆర్సి, సిఏఏ విదేశీ విద్యా వంటి వాటిపై గురించి ఎందుకు మాట్లాడలేదని విమర్శించారు. మైనార్టీలపై దాడులు జరిగినప్పుడు మీరు ఎక్కడున్నారని ప్రశ్నించారు. కనీసం మసీదులకు కూడా నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. మైనార్టీలకు పదవులు ఇస్తున్నామని చెప్పి.. పథకాలు రద్దు చేశారన్నారు. మీరు మైనార్టీలు ద్రోహం చేశారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి సైఫుద్దీన్ మాట్లాడుతూ, ఇస్లాం మతం నుంచి మేయర్ వసీంను వెంటనే బహిష్కరించడమే సరైన చర్య అన్నారు. ముందు ఆయన అల్లాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇఫ్తార్ విందుకు మీరు వెళ్ళవద్దని చెప్పినా.. పెద్ద ఎత్తున మైనార్టీలు పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారన్నారు. సోషల్ మీడియాలో మీరు చేసిన ప్రచారాలను చూసి మైనార్టీలు చీత్కరించుకుంటున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా మైనార్టీల పక్షాన తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు తాము వ్యతిరేకమని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారని, దీనిపై కమిటీ కూడా వేసినట్లు వివరించారు. ఐదేళ్ల పాటు మైనార్టీలకు ద్రోహం వైసీపీని ప్రజలంతా బాయ్ కాట్ చేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం బాషా, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ నాయకుడు ఖాలందర్ లు మాట్లాడుతూ, గతంలో ఈ హిజాబ్ ను వ్యతిరేకించినప్పుడు మీరు ఏమయ్యారని ప్రశ్నించారు. వైసిపి హయాంలో ఎవరికి మేలు జరిగిందో ఒకసారి సమాధానం చెప్పాలన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది మైనార్టీలకు పదవులు ఇచ్చారని, వారు ఆ పదవులకు వన్నెతెచ్చే విధంగా వ్యవహరించారన్నారు. మైనార్టీల గురించి అసెంబ్లీలో మాట్లాడిన అప్పటి డిప్యూటీ సీఎం నారాయణ గురించి మీరు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. వైసిపి హయాంలో వక్ఫ్ ఆస్తులు పెద్ద ఎత్తున అన్యాక్రాంతమయ్యాయన్నారు. తెలుగుదేశం పార్టీ మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆస్తులను పరిరక్షణ కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు.

## 250 మందికి చీరలు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురంలో టిడిపి నాయకుడు రహంతుల్లా 250 మందికి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి, వేంపల్లి టీడీపీ ఇంచార్జ్ రఘునాథరెడ్డి, మాజీ పట్ట ణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, సీనియర్ టిడిపి నాయకుడు సిద్ధారెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షు డు షేక్ మహబూబ్ బాషా, నల్లగారిభాస్కర్ రెడ్డి లు హాజరై రహంతుల్లా ఏర్పాటుచేసిన చీరలను వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించు కుని రహమతుల్లా ఈ సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. రహంతుల్లా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గోవిందరెడ్డిని ఆహ్వానించిన బండి నరవ దేవాలయ కమిటీ సభ్యులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణానికి సమీపం లోని ఏపూరి పేట రోడ్డులో గల బండి నరవ ప్రాంతంలో 108 శివలింగ ములతో ఏప్రిల్ నెల 13వ తేదీ ఆదివారం రోజున ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన శ్రీ నందీశ్వర స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డిని బండి నరవ దేవాలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పోరుమామిళ్ల శాఖ అధ్యక్షులు ఫణి రావు స్వామి దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు కల్లూరు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి సిద్దు రామ సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు కొప్పరపు గురు ప్రసాద్, కట్టమూరి శిరీష్, వరప్రసాద్ శ్రేష్ఠి, దమ్మనపల్లె బాలచంద్రుడు, గాజుల పల్లె రవీంద్రారెడ్డి ,బీరం సురేంద్రారెడ్డి రాంభూపాల్ రెడ్డి కె టంకట్రాంరెడ్డి ,సెట్టెం చెన్నయ్య ,చాపాటి సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బస్టాండు వేలం వాయిదా- జంతు వదశాల 325,000

ప్రజాభూమి ముద్దనూరు



స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం బస్టాండ్ లో వాహనాల నిలుపుదల కోసం, జంతు వదశాల లో పన్ను వసూలు చేసుకునేందుకుగాను2025-26 సంవత్సరానికి గా ను గుత్తే దారులకు పంచాయతీ అధికారులు వేలంపాట అయితే వాహనాల పన్ను లు వసూలు చేసుకునేందుకు ఎవరు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొను కాకపోవడంతో వాయిదా పడింది. జంతువుల మాత్రం నలుగురు పోటీ పడగా సర్కారు వారి పాట లక్ష నలభై వేలు దగ్గర నుండి మొదలు కాగా మూడు లక్షల 25 వేలకు మంటి లక్ష్మీదేవి కైవసం చేస్కుందని వివో పి ఆర్ డి వీరభద్రుడు. పంచాయతీ సెక్రటరీ నరసింహులు తెలిపారు. బస్టాండు వేలంపాట నేడు 11 గంటలకు జరగనున్నట్లు పేర్కొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:




చలివేంద్రాన్ని ప్రారంభించిన పోరు మామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన వేసవిలో దాహం తీర్చేందుకు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ లోని గాంధీ బొమ్మ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం.. కార్యక్రమాన్ని ఎంపీడీవో రమణారెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతం వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలని ఆయన కోరారు. వడ దెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రవిశంకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట గ్రామపంచాయతీ నర్వకాటి పల్లె దారిలో రోడ్డు ప్రక్కన ఉన్నచెత్త నుండి సంపద కేంద్రాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పరిశీలించారు పంచాయతీ కార్యదర్శి సుధాకర్, గ్రీన్ అంబాసిడర్స్ తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలని సూచనలు సలహాలు ఆదేశాలు జారీ చేశారు ప్రజలకు కూడా ఆదర్శంగా ఉండాలని వారు ఉదయం టిఫిన్ కూడా అక్కడనే చేసినారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి కె ఆర్ ఎం ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి సుధాకర్ గ్రీన్ అంబాసిడర్ చంద్రపాల్గొన్నారు.

## రామసుబ్బన్న మృతదేహానికినివాళులర్పించిన మున్సిపల్ ఇంచార్జ్, చైర్మన్

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల ఆర్టీసీ డిపో కంట్రోలర్ గా పనిచేసి రిటైర్ అయిన ఆర్టీసీ ఉద్యోగి, ఆంధ్రజ్యోతి విలేఖరి రామకృష్ణ తండ్రి అయిన రామసుబ్బన్న గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. రామసుబ్బన్న మృతి విషయం తెలుసుకున్న పులి వెందుల పట్టణ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయ కులు సూరి, కృష్ణమూర్తి లు రామ సుబ్బన్న మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## కర్నూలు పై కక్ష ఎందుకు ముఖ్యమంత్రి గారు?

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్(సమన్వయకర్త) ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



తెలుగు ప్రాంతాల ఏకీకరణ కోసం తనను తాను త్యాగం చేసుకున్నటువంటి గడ్డ నా ఈ కర్నూలు. అటువంటి ఈ కర్నూలు గడ్డమీద ఏమాత్రమే గాని జాలిదయా చూపని ప్రస్తుత రాజకీయనాయకులు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినటువంటి సందర్భంలో రాష్ట్రాని కి రాజధానిగా నిలబడినటువంటిది కర్నూలు. అటువంటి కర్నూలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం తన రాజధానిని త్యాగం చేసినది అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ (సమన్వయకర్త), మూలం ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ విభజన తర్వాత అదే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్ప టికీ రాజధానిగా ఉండవలసిన కర్నూలు, రాయల సీమ నాయకుల పదవీకాంక్షకు ఆంధ్ర ప్రాంత నాయ కుల కుట్రలకు బలై తన అస్తిత్వాన్ని కోల్పోతున్నది అన్నారు. కానీ కాలక్రమంలో సిద్దేశ్వరం అలుగు వద్ద డ్యామును నిర్మించకుండా శ్రీశైలం ప్రాజెక్టును సాగునీటి ప్రాజెక్టు కింద కాకుండా విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా నిర్మించి నాగార్జునసాగర్ డ్యామ్ కు ఓవర్ హెడ్ ట్యాంక్ మాదిరి మార్చి వేశారన్నారు. దీనివలన రాయలసీమ ప్రాంతం కి నీటి సౌకర్యము లేకుండా చేశారన్నారు. విభజిత ఆంధ్ర ప్రదేశ్ కు ప్రధమ ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంత వ్యక్తి అయినప్పటికీని రాయలసీమకు న్యాయముగా రావలసినటువంటీ రాజధానిని కర్నూలు ప్రాంతా నికి రాకుండా కులతత్వంతోను వ్యక్తిగత ప్రాపగండ కోసము కీర్తి ప్రతిష్టల కోసము అమరావతి ప్రాంతా నికి తరలించారు అన్నారు.తర్వాత వచ్చినటు వంటి వైకాపా ప్రభుత్వము తమ విధానాలలో భాగమైనటువంటి వికేంద్రీకరణ పద్ధతి ద్వారా కర్నూలులో ఏర్పాటు చేయవలసినటువంటిది పరిపాలన రాజధాని, కానీ హైకోర్టును ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేసి కనీసంలో కనీసమైన రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్నటువంటి అన్యాయంని కొద్దిపాటిలో అయినా సరిదిద్దే ప్రయత్నం చేశారు అన్నారు. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ని పాక్షికంగా అభినం దించవల సినదే. కానీ ఆ సమయంలో కూడా ఆంధ్ర ప్రాంతం లో ఉన్నటువంటి వారి ఆధ్వర్యంలో నడుస్తున్నటు వంటి పత్రికలలో కర్నూలులో హైకోర్టు వస్తే ఏమి ఉపయోగము నాలుగు జిరాక్స్ మిషన్లు మూడు కంప్యూటర్ సెంటర్లు వస్తాయి అంతే కదా అని వెటకారం చేశారు అన్నారు. కర్నూలుకు హైకోర్టు రాకుండా ఆంధ్ర ప్రాంతంలో పెట్టుబడిదారుల సహకారంతో ఉద్యమం నడిపించారు అన్నారు. అది కూడా పత్రికలలోనూ టీవీలలోనూ విపరీతమైనటువంటి ప్రచారం గావించారని, అదే రాయలసీమ ప్రాంతం ప్రజలు హైకోర్టు కర్నూలుకు కావాలి అని చెప్పి ప్రతి జిల్లా కేంద్రంలోనూ కొన్ని సంవత్సరాలు రిలే నిరాహార దీక్షలు చేసినప్పటికీ ఏ పత్రికలలో కూడా ప్రచురణకు నోచుకోలేదు, కడపలోనే కోటిరెడ్డి సర్కిల్ దగ్గర దాదాపు నాలుగు సంవత్సరాలు హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేయాలి అని జూనియర్ లాయర్లు ప్రతి దినము రిలే నిరాహార దీక్ష నిర్వహించినారు అన్నారు.కానీ ఈ విషయము ఏ ప్రముఖ పత్రికల లో కూడా ప్రముఖముగా ప్రస్తావించబడలేదు. అదే కర్నూలు జిల్లాలో హైకోర్టుతో పాటు న్యాయ విశ్వవిద్యాలయం కూడా నిర్మాణము జరిగే ప్రయత్నం జరిగినది అన్నారు. దీనివలన విశ్వవిద్యాలయంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సమీపములోనే హైకోర్టు ఉండటం వలన వారి యొక్క నైపుణ్యతను పెంచుకునే దానికి ఎంతో అవకాశం ఉండేది అన్నారు. ప్రస్తుతం వచ్చినటువంటి ఎన్డీఏ ప్రభుత్వము హైకోర్టును కూడా కర్నూలు నుంచి అమరావతికి తరలించే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. శ్రీశైలం వద్ద సిద్దేశ్వరం నందు తీగల వంతెన ప్రతిపాదన చేసి ఆమోదించడం మరీ దారుణం సిద్దేశ్వరం అలుగు ను బ్యారేజీ కం బ్రిడ్జి గా నిర్మిస్తే రాయలసీమ ప్రాంతానికి నీటి వెసులు బాటు జరిగేది అన్నారు. ఈ అంశం మీద గతంలో విపరీతముగా మాట్లాడిన టువంటి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వారి కుమార్తె ప్రస్తుత ఎంపీ అయినటువంటి బైరెడ్డి శబరి కూడా స్పందించకపోవడం రాయలసీమ ప్రజల దౌర్భాగ్యం అన్నారు. రాయలసీమ అంశము వారి వారి యొక్క పదవుల సాధనకు మాత్రమే ఉపయోగప డే ఒక బ్రహ్మాస్త్రం అవుతున్నది అనేది స్పష్టం అయిందన్నారు. కృష్ణా నది జలాల యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని కర్నూలు నందు స్థాపించేదానికి చాలామంది ప్రతిపాదనలు పంపారు, కానీ చంద్ర బాబు నాయుడు దీనిని కూడా అమరావతికే తరలించారు అన్నారు. నారా చంద్ర బాబు నాయుడు కర్నూలుకు రావలసినటు వంటి రాజధానిని రాకుండా చేశారు అన్నారు. వస్తున్నటువంటి హైకోర్టును కూడా రాకుండా తిరిగి తీసుకెళ్లారు అన్నారు. సిద్దేశ్వరం తీగల వంతెన కాకుండా బ్యారేజీరోడ్డువంతెనగా మార్చే దానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చించకుండాకర్నూలు అభివృద్ధి మీద కన్నెర చేస్తున్నారు అని ధ్వజమెత్తారు.

## కౌన్సిల్ సమావేశం రసాభాస - ప్రభుత్వం నీటి పన్ను పెంపు.. పేద ప్రజలపై భారం

**పార్టీ మారిన కౌన్సిలర్లకు అధికారులు పెద్దపీట**
**అధికారులపై కౌన్సిలర్ల ప్రశ్నల వర్షం**
**సమస్యలను పరిష్కరించలేదు అంటూ అధికారులపై ఆగ్రహం**

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మున్సిపాలిటీ కార్యాలయంలో ని కౌన్సిల్ హాలులో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. కౌన్సిలర్లు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు.మున్సిపా లిటీ పరిధిలోని ప్రజల సమస్యలను అధికారులు పరిష్కరించడం లేదు అంటూ కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డుల్లో నీరు సక్రమంగా రావడం లేదని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎన్ని మార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని, కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాలంటూ నిలదీశారు. దీంతో వార్డులోని సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు కౌన్సిలర్లకు హామీ ఇచ్చారు. ముందుగా మునిసిపాలిటీలోని చేపట్టబోయే పనులనులకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు అనంతరం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నీటి పన్ను పెంచి ప్రజలపై ఎన లేని భారాన్ని మోపిందన్నారు. అలాగే వార్డుల్లో ఏదైనా ప్రభుత్వ కార్యక్రమం చేపట్టేటప్పుడు ముందుగా ప్రోటోకాల్ ప్రకారం కౌన్సిలర్లకు సమాచారం అందించాలని అలా లేకుండా మున్సిపల్ అధికారులు ఇష్టాను సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే ఒకచోట ఉన్న సచివాలయాన్ని మరొక చోటికి మార్చాలి అంటే కౌన్సిల్ ఆమోదం తెలపాలని, అలా కాకుండా సచివాలయాన్ని మరొక చోటికి మార్చాలని చూస్తే కోర్టును ఆశ్రయిస్తామని అధి కారులను హెచ్చరించారు. అలాగే ఇంటి పన్నులు చెల్లించడంలో పులివెందుల మున్సిపాలిటీ ముందంజలో ఉందని, ఇంటి పన్నులతో పాటు అన్ని పనులు చెల్లించే విధంగా అది అధికారులు కౌన్సిలర్లు కృషిచేసి పులివెందుల మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ వరప్రసాద్ కోరారు

**స్పందించని అధికారులు ?**

మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవా లంటే డి.ఈ. చిదానంద రెడ్డి ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని 21 వార్డ్ కౌన్సిలర్ కోడి రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులోని సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తారని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలే పరిష్కరించాలంటే అధికారులు స్పందించడం లేదని ఆయన కౌన్సిల్ సమావేశంలో అధికారు లను నిలదీశారు. వార్డుల్లో సక్రమంగా నీరు రావడంలేదని అలాగే వీధిలైట్లు కూడా పనిచేయడం లేదని వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు.

**సక్రమంగా బియ్యం పంపిణీ చేయాలి.. సరైన హామీ ఇచ్చేవరకు కౌన్సిల్ హాలులోనే..**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని, రెండు రోజులు మాత్రమే పంపిణీ చేస్తున్నారని 32 వ వార్డు కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డిప్యూటీ తాసిల్దార్ సరైన సమాధానం చెప్పకపోవడంతో కౌన్సిలర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా బియ్యం పంపిణీ చేస్తామని ఉన్నత అధికారులు హామీ ఇచ్చేంతవ రకు కౌన్సిల్ హాల్ లోనే ఉంటానని బయటికి వెళ్లే ప్రసక్తి లేదని భీష్మించుకుని కూర్చున్నారు. అధికారులు స్పందించకపోవడంతో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ చరవాణి ద్వారా ఆర్డిఓ చెన్నయ్య దృష్టికి తీసుకెళ్లడంతో వచ్చే నెల నుంచి బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో సమస్య సద్దుమనిగింది

**పార్టీ మారిన కౌన్సిలర్లకు అధికారులు పెద్దపీట !**

వైకాపా పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి మారిన కౌన్సిలర్లకు అధికారులు పెద్దపీట వేస్తున్నారని వైకాపా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదివరకు కౌన్సిల్ సమావేశంలో ఒకటవ వార్డు నుండి 33 వ వార్డు వరకు క్రమ పద్ధతిగా కౌన్సిలర్లు కూర్చునే వారని, 13వ వార్డు కౌన్సిలర్ రంగనాయ కులు, 30వ వార్డు కౌన్సిలర్ షాహిదాలు వైకాపా పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి తీర్థం పుచ్చుకో వడంతో పార్టీ మారిన కౌన్సిలర్లను క్రమ పద్ధతిలో కాకుండా ముందు వరుసలో కూర్చోబెట్టడం ఏమిటని కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించారు ? దీంతో మున్సిపల్ కమిషనర్ సరైన సమాధానం చెప్పకపోవడంతో కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాయల్ కాపునాడు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి పట్టణంలోని బలిజ సంఘం వారి శ్రీ మంగళ గౌరీదేవి దేవస్థానంలో, రాయల్ కాపునాడు ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సరం 2025-26 కు సంబంధించిన నూతన తెలుగు సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, రాయల్ కాపునాడు యూత్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కావలి కృష్ణతేజ లు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా మరియు రాజకీయపరంగా సంఘీయులను పటిష్టం చేయాలన్న సిద్ధాంతంతో రాయల్ కాపునాడు ఆవిర్భవించింది అని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి ఉపకులాలను సంఘటితం చేస్తూ పరస్పర సహాయం పొందేలా కార్యాచరణ రూపొందించుకుంటున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. శత సంవత్సరముల చరిత్ర కలిగి ఉండి, బలమైన కార్యవర్గం కలిగివున్న, వేంపల్లి బలిజ సంఘంలో "రాయల్ కాపునాడు" నూతన తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరగటం శుభపరిణామం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కులాయప్ప, కటిక చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, ఆరుషేర్ల రంగయ్య, పద్మా రాజ్ కుమార్, మారుతి ప్రసాద్, గాలి హరిప్రసాద్, పసుపులేటి రాము, దాసరి రవిశంకర్, కేపి వెంకటరమణ, పసుపులేటి వీరభద్ర, అంజి, జగన్ మోహన్, నందమండలం ప్రసాద్, నాగమల్లికార్జున, సునీల్, వేంపల్లి, చక్రాయపేట, పెండ్లిమర్రీ మండలాలకి చెందిన బలిజ ప్రముఖులు, రాయల్ కాపునాడు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## బ్రైట్ మైండ్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు

ప్రజాభూమి :బ్రహ్మంగారి మఠం




బ్రైట్ మైండ్ స్కూల్లో ముందస్తు ఉగాది సంబరాలు బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని బ్రైట్ మైండ్ పాఠశాల లో ముందస్తు కొత్త సంవత్సరం ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు బ్రైట్ మైండ్ స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈసందర్భంగా ఉగాది విశిష్టతను గొప్పతనాన్ని పచ్చళ్ళు గురించి విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు.విద్యార్థిని



విద్యార్థులనృత్యాలు,పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి,అలాగే గతనెల లోకడప శ్రీహరి డిగ్రీ కాలేజీలో జరిగిన రాయలసీమ అబాకస్ జోన్ కాంపిటీషన్లో వివిధ పాఠశాలలో నుంచి పాల్గొనగా బ్రహ్మంగారి మఠానికి చెందిన బ్రైట్ మైండ్స్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కూడా బహుమతులు సాధించారు. ఉగాది సంబరా లకు అతిథులుగా వచ్చిన వీరారెడ్డి శ్రీనివాసాచారి, నరేష్ చేతుల మీదుగా ఆ బహుమతులను ఈరోజు పాఠశాల ప్రాంగణంలో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఆదినారాయణ,సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆన్లైన్ తొలగించి న్యాయం చేయండి

### సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో రవీంద్రా రెడ్డి కి వినతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మా భూమిని అక్రమ ఆన్లైన్ చేసుకున్న చిట్టెం రెడ్డి సంతోష్ రెడ్డి విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అక్రమ ఆన్లైన్ తొలగించి మా భూమిని మాపై ఆన్లైన్ చేయవలసిందిగా గురువారం మార్కాపురం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రవీంద్ర రెడ్డికి చిన్న దోర్నాల కు చెందిన తంగిరాల యేసు తండ్రి చిన్న ఆవులయ్య, వినతిపత్రం సమర్పించారు. గత 30 సంవత్సరాల క్రితం గుండారెడ్డి లక్ష్మయ్య వద్ద స్వాధీన అగ్రిమెంటు ద్వారా చిన దోర్నాల గ్రామ ఇలాకాలో గల 527 సర్వేనెంబర్ నందు 1:90 ఎకరా 90 సెంట్లు విస్తీర్ణం గల భూమిని కొను గోలు చేయడం జరిగిందని అప్పటినుండి 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఆన్లైన్ నమోదు కొరకు ఎమ్మార్వో కు అర్జీ చేసుకొనగా ఆన్లైన్ చిట్టెం రెడ్డి సంతోష్ రెడ్డి పేరుపై నమోదు చేసి ఉన్నట్లు తెలుసుకొని ఎమ్మార్వో కి పలుమార్లు వినతి పత్రం సమర్పించినప్పటిక ీపట్టించుకోకపోవడంతో ఈరోజు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు వినతిపత్రం ఇవ్వడంజరిగింది. ఇప్పటికైనాఉన్నతాధికారులు మేము కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూమిని అక్రమ ఆన్లైన్ చేసుకున్న చిట్టెం రెడ్డి సంతోష్ రెడ్డి పై విచారణ చేసి చట్టపకారం చర్యలు తీసుకొని, మా భూమిని మాకు ఆన్లైన్ చేసి, పాస్ పుస్త కాలు మంజూరు చేయవలసిందిగా తంగిరాల ఏసుఏ.ఓ.రవీంద్ర రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.

## ఉగాది పర్వదినాన ఆకాశవాణిలో కవి సమ్మేళనం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని ఆకాశవాణి కేంద్రం నందు ఈనెల 30 తేదీన విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని,కవి సమ్మేళనాన్ని ప్రసారం చేస్తున్నట్టు కార్యక్రమం నిర్వహణ అధికారి పి ప్రశాంత్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 7:15 గంటలకు కవి సమ్మేళన ప్రసారమవుతుందని,ఇందులో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ కవులైన డాక్టర్ కప్పగంతుల మధుసూదనశాస్త్రి,దేవుళ పల్లి విశ్వనాథం,డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి,తేళ్ల అరుణ,డాక్టర్ నూనె అంకమరావు,దిట్ట కవి శ్రీనివాసచార్యులు,పావులూరి మల్లికార్జున ఎం వెంకట సుబ్బారావు లు పాల్గొని ఉగాది పండుగ విశిష్టతను తెలిపారు అన్నారు.శ్రోతలు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని 101.5 మెగా హెడ్జ్ పై వినవచ్చు అని తెలిపారు. కవి సమ్మేళనానికి డాక్టర్ కప్పగంతుల మధుసూదనాశాస్త్రి అనుసంధాన కర్తగా వ్యవహరించారని తెలిపారు.

## క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించాలి

### -విద్యార్థులకు అవార్డుల ప్రదానం చేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురంటౌన్




విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించి ముందు కెళ్లాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. పట్టణ సమీపంలోని కొటిపి వద్ద ఉన్న లయోలా పాఠశాలలో శుక్రవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, మంచి నిర్ణయాలు తీసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్య నేర్చుకోవడం వల్ల సమాజంలో ప్రత్యేక గౌరవ ప్రతిష్టలు ఉంటాయని తెలిపారు. గురువులు బోధించే పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు అవగతం చేసుకొని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు.లయోలా విద్యాసంస్థలు క్రమ శిక్షణకు పెట్టింది పేరుగా ఉంటున్నాయని కొనియాడారు. అలాంటి విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యా యులకు మెమోంట్లు సర్టిఫికెట్లు బహుకరించారు. అదే విధంగా క్రీడలు, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కొటిపి మాజీ సర్పంచ్ ఉమాశంకర్ రెడ్డి, ఐఓబి బ్యాంక్ మేనేజర్ శశాంక్, రిటైర్డు హెడ్ మాస్టర్ గోవింద రెడ్డి, ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్, చర్చి ఫాదర్ ఆంటోని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి సంఘ సభ్యురాలు వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలి

ప్రజాభూమి, రామచంద్రపురం




రామచంద్రపురం మండలం లోని ప్రతి సంఘంలోని సభ్యురాల వివరాలను యాప్ ద్వారా విధిగా నమోదు చేయాలని డిఆర్డిఏ ఏపీడి ప్రభావతి అన్నారు. మండల మహిళా సమైక్య నందు 2025-26 సంవత్సరం నకు వార్షిక క్రెడిట్ మరియు జీవనోపాదుల ప్రణాళిక మీద రెండవ రోజు శుక్రవారం యానిమేటర్లకు మరియు వివోఏలకు శిక్షణ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభావతి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటవ తేదీ నుంచి 8వ తేదీ లోపు ప్రతి మహిళ వివరాలను పూర్తి చేయాలని గుర్తు చేశారు. యాప్ ద్వారా నమోదు చేయటం పై అవగాహన కల్పించారు. ఏపిఎం గురుమూర్తి మాట్లాడుతూ మండలంలో 835 మహిళా స్వయం సహాయక సంఘాలలో సుమారు 8516 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. యాప్ ద్వారా సభ్యుల అవసరాలకు అనుగుణంగా ఆర్థిక అవసరాలు నమోదు చేయటానికి ప్రతి ఐదు సంఘాలకు ఒక యానిమినేటర్ ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 214అర్జీలు పరిష్కారం: ఎమ్మార్వో వెంకటరమణ

ప్రజాభూమి, రామచంద్రపురం




రామచంద్రాపురం మండలం ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలపై ఇటీవల మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. శుక్రవారం స్థానిక మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వెంకటరమణ విలేకరులతో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సులలో మండలంలో పూర్తిగా 234 వినతులు వచ్చాయన్నారు. వాటిలో 214 పూర్తిస్థాయిలో పరిష్కరించామని మిగిలిన 24 వినతులను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు.

## జెఐహెచ్, ఎస్ఐఓ, ఐవైయమ్ ఆధ్వర్యంలో సర్వమతాల ఆత్మీయ ఇఫ్తార్ (విందు) సమావేశం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం: జమాఅతె ఇస్లామీ హింద్ (జెఐహెచ్), ఎస్ఐఓ, ఐవైయమ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో వివిధ మతాల ఆత్మీయ సోదరుల ప్రత్యేక ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ప్రధాన వక్త జెఐహెచ్ సభ్యులు మాలిక్ బాషా మాట్లాడుతూ, "రమజాన్ ఉపవాస దీక్ష ప్రాముఖ్యతను, పవిత్ర ఖురాన్ విశిష్టత ను వివరించారు. ఉపవాసం కేవలం భౌతిక నియంత్రణ మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక శుద్ధి, సహనశీలత, క్రమశిక్షణ, పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, మానవత్వాన్ని పెంపొందించడం వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తుందని. తెలియజేశారు.ముఖ్య అతిథి జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు అష్రఫ్ అలీ మాట్లాడుతూ జెఐహెచ్ సంస్థ గత 77 ఏళ్ల గా దేశవ్యాప్తంగా ఆరోగ్య, విద్య, సామాజిక సేవలు, మహిళా సాధికారత, పేదల సహాయం, యువత అభివృద్ధి వంటి అనేక రంగాల్లో సేవలందిస్తూ, సమాజంలో ప్రేమ, మతసామరస్యం, న్యాయాన్ని నెలకొల్పే దిశగా కృషి చేస్తోందని, విభిన్న వర్గాల మధ్య ఐక్యత కొరకు రాజ్యాంగ బద్ధంగా కృషి చేస్తున్న సంస్థ అని, మతసామరస్యాన్ని, శాంతిని, పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలనిపిలుపునిచ్చారు.విశిష్ట అతిథులు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, ఏపీయుడబ్లూజె జిల్లా అధ్యక్షులు ఎన్.వి రమణ, బాప్టిస్ ఫీల్డ్ ప్రెసిడెంట్ సజీవరాజు, జామియా మస్జిద్ ముతవల్లీ సఫ్దార్ బేగ్, సీనియర్ పాత్రికేయులు అల్లు రెడ్డి, ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు అమీర్తదితరులు మతసా మ రస్యాన్ని ప్రోత్సహిస్తూ, విభిన్న వర్గాల మధ్య.పరస్పర అవగాహన,సోదరభావం, ఐక్యతకు ప్రతీకలు గా నివడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతుందని, జెఐహెచ్, ఎస్ఐఓ, ఐవైయమ్ సంస్థల కృషిని అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెఐహెచ్ పట్టణ అధ్యక్షులు సికిందర్, ఎస్ఐఓ జిల్లా అధ్యక్షులు ఖాలిద్, ఐవైయమ్ రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్,జిల్లా అధ్యక్షులు తరహా,పట్టణ అధ్యక్షులు రసూల్, ఎమ్ హెచ్ పియస్ నాయకులు జాబిర్, ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేష్, సాయి, ఎస్సీ ఎస్టీ బీసీ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు,వెంగళరావు, మాల మహానాడు నాయకులు నాగయ్య, దళిత నాయకులు ఉత్తమ్ కుమార్, బాబీ, బీసీ నాయకులు దేవలూటి శంకర్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు నేడు స్వామి వారి ఉండి లెక్కింపు లో రెండు నెలల 25 రోజులకు గాను 6,33,102 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలో మార్కాపురం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నాగమల్లేశ్వర రాజు పర్యవేక్షణలో నిర్వహించారు. లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి మహిళా భక్త బృందం మహిళలు , ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అశ్వర్థ నారాయణరెడ్డి

### -పార్టీ విధేయుడి వైపే బాలయ్య మొగ్గు

ప్రజాభూమి హిందూపురం టౌన్



హిందూపురం నియోజకవర్గంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడిగా గుర్తింపు పొందిన మణేసముద్రంకు చెందిన అశ్వర్థ నారాయణరెడ్డిని హిందూపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా హిందూపురం నియోజకవర్గానికి ఈ పోస్టు దక్కింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలోనే కొనసాగుతూ సీనియర్ నాయకుడిగా, వివాద రహితుడిగా అశ్వర్థ నారాయణ రెడ్డికి గుర్తింపు ఉంది. ఆసియా లోనే చింతపండు, రెండు మిర్చి లావాదేవీలకు పేరెన్నిక గన్న హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కోసం పలువురు కూటమి పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు సాగించారు. అయితే పార్టీ పట్ల విధేయుడుగా ఉన్న అశ్వత్ నారాయణరెడ్డి వైపే స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మొగ్గు చూపినట్లు అభిప్రాయల వ్యక్తమవుతున్నాయి. అశ్వర్థ నారాయణ రెడ్డి హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా నియమితులు కావడం పట్ల ఆయన స్వగ్రామం మణే సముద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపు కున్నారు. పలువురు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అశ్వర్థ నారాయణ రెడ్డిని కలిసి సన్మానించి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈసందర్భం గా అశ్వర్థనారాయణ రెడ్డి మాట్లా డుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల నమ్మకాన్ని వమ్ము చేయకుండా హిందూపురం వ్యవసాయ మార్కెట్ పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయం గా ముందుకెళతారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణ తదితరులకు అశ్వత్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీలో 'మెడికల్ ఫెయిర్' కార్యక్రమానికి హాజరైన డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం భారత వైద్య పరికరాల రంగం అభివృద్ధి ఎజెండాగా ఢిల్లీలో 'మెడికల్ ఫెయిర్' కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు రావడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ముఖ్యంగా మెడికల్ డివైజెస్ సరికొత్త ఆవిష్కరణల గురించి ప్రధానంగా చర్చ జరిగింది. వైద్య రంగంలో పురోగతి రోగనిర్ధారణ ఖచ్చితత్వాన్ని పెంచడమే కాకుండా చికిత్సా విధానాలు సులభతరం చేయడానికి అవసరమైన పరికరాలను మరింత అభివృద్ధి చేసే విధానాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ డివైజెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ. సంకినేని వేణుగోపాల్ రావు , మరియు ఎస్ ఆర్ సి లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారావారి పల్లిలోపాడి పశువులఎదక్రమబద్ధీకరణ పైఅవగాహనకార్యక్రమం..!

### ముఖ్యఅతిథిగాపాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం, నారావారిపల్లెలో క్లస్టర్ ఏరియా నందు పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నానిపాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులుఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంఅందజేశారు. పాడి పశువులలో ఎద క్రమబద్ధీకరణ పథకము అమలు గురించి పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పశువులతో అధిక పాల ఉత్పత్తితో అధిక ఆదాయం లభిస్తుందని, పశువులకు ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరీక్షలు చేసి ఉచిత టీకాలు, మెరుగైన కృత్రిమ గర్భధారణ, సబ్సిడీ పైపశువులకు మేత, ఆహార పదార్థాల పంపిణీలతో పాటు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందనితెలిపారు. రైతులు ఈ పథకాలనుసద్వినియోగం చేసుకొని,పాలఉత్పత్తిపెంచుకోవాలనితెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి, పాల ఉత్పత్తి పెంపుకు పాడి పశువుల ఎద క్రమబద్ధీకరణ (బ్రీడింగ్) పథకం ఎంతో కీలకమనిఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, ఈ పథకాలనురైతులుసమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పాలఉత్పత్తిని మెరుగుపరిచే ఈ వ ధ కం తో రై తు ల కు ఆర్థికంగాలాభం కలుగుతుందని ఆయన అన్నారు. రంగంపేట నుంచి భీమవరం వరకు 103 గోకులం షెడ్లు ఏర్పాటుకు 2 కోట్ల 26 లక్షలు శాంక్షన్ చేసినట్లు, 55 ఆవుల లోన్లకు గాను 75 లక్షలు శాంక్షన్ చేసినట్లు,పశువులకు వాటర్ స్టోరేజ్ కొరకు తొట్టెలు 22 లక్షల 50 వేల రూపాయలతో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు, పశు బీమా పథకం ద్వారా 1,124 పశువులకు 3 కోట్ల 37 లక్షల 20 వేల రూపాయలతో పశు నష్ట బీమా పథకం ద్వారా పశువులకు ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, రైతులకు ఉచితంగా లభించే పశు వైద్య సేవలు, కృత్రిమ గర్భధారణ, పోషకాహార పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎంఆర్ఓ, రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## నెత్తుకుప్పం పంచాయతీలో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు

### చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిజె డి జగన్

ప్రజాభూమి, రామచంద్రపురం





రామచంద్రపురం మండలంలోని నెత్త కుప్పం పంచాయతీలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జె డి జగన్ అన్నారు. దాదాపు కోటి రూపాయల పైచిలుక నిధులను నెత్త కుప్పం గ్రామపంచాయతీకి కేటాయించడంతో గత రెండు నెలలుగా సిసి రోడ్, కల్వర్టులు పాఠశాల ప్రహరీ గోడ, పాఠశాలలో బాత్రూమ్స్ నిర్మాణ పనులు శుక్రవారంతో పూర్తి చేశామని జేడీ జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి తక్కువ కాలంలోనే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి నెత్త కుప్పం పంచాయతీ అభివృద్ధి పనులకు కోటి రూపాయల పైచిలుక నిధులు కేటాయించడం ఆయన మాటకు నిదర్శనమని కొనియాడారు. కోటి రూపాయలు నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి ఆలయం వరకు, తిరుపతి అనుపల్లి ప్రధాన రహదారి నుంచి నెత్త కుప్పం గ్రామం వరకు సిసి రోడ్లు వేయడం, గత ఎన్నో సంవత్సరాలుగా ప్రధాన రహదారిలో కల్వర్టులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న పలు గ్రామాల ప్రజలు అభ్యర్థుల మేరకు కల్వర్టుల నిర్మాణం, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకుల, విద్యార్థుల కోరిక మేరకు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, బాత్రూమ్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని, చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి పనులు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్న పూర్తి సహాయ సహకారాలతో సర వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నెత్త కుప్పం పంచాయతీ లో పనులను ఇంజనీరింగ్ డిఇ, ఏ ఈ లు పూర్తి పర్యవేక్షణలో వారి సహాయ సహకారాలతో పూర్తి చేసామని తెలిపారు. నెత్త కుప్పం గ్రామ ప్రజల ఆకాంక్షకు నెరవేర్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నకి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, పంచాయతీ గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియపరిచారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677